


# పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1


మార్కెట్లో మంటలు





సంపుటి : 14 సంచిక : 135 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 15-05-2026 పేజీలు :12 వెల :03/-


# ఆర్డీటీకి అండగా ఉంటాం

ఆర్డీటీ ఓ సంస్థ కాదని.. గొప్ప సేవా వ్యవస్థ అని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆర్డీటీ ద్వారా అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తాను ఆర్డీటీ సేవలు చూశానని ఇక్కడ అందుతున్న సేవలు తనను బాగా కదిలించాయని చెప్పుకొచ్చారు. ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. తాను చేపట్టిన పాదయాత్ర అనంతపురం దాటినా అనేకసార్లు ఆర్డీటీ గురించి తెలుసుకున్నానని తెలిపారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ డెరెక్టర్ మాంచో ఫెర్రర్‌తో చాలాసార్లు మాట్లాడి ఫాలో అప్ చేశామని మంత్రి లోకేశ్ తెలిపారు. అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తోండటంతో తాను మద్దతు ఇచ్చానని అన్నారు.



## 'నీట్' ఎప్పుడు

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ - అండర్ గ్రాడ్యుయేట్(నీట్ యూజీ) 2026 రీ షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. అకడమిక్ క్యాలెండర్ సహా ఇతర ప్రధాన పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, కొత్త తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) డీజీ తెలిపారు. అయితే.. ఈ పరీక్షను జూన్‌లో నిర్వహించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. 2024లోనూ ఇదే తరహాలో నీట్ యూజీ పరీక్ష రద్దైన సందర్భంలో జూన్ 23న మరోసారి పరీక్ష జరిగింది.



# ఢిల్లీ మద్యం కేసులో కీలక పరిణామం

- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.
- ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై ధిక్కార చర్యలకు ఉపక్రమించిన అనంతరం.. తదుపరి విచారణ నుంచి జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకున్నారు.
- ఈ కేసును వేరే ధర్మాసనం విచారిస్తుందని ఆమె పేర్కొన్నారు.
- జస్టిస్ స్వర్ణకాంత శర్మ గురువారం కీలక ఉత్తర్వులు జారీ..



# టోకు ధరలు రెట్టింపు

- ఏప్రిల్‌లో 8.3 శాతానికి ద్రవ్యోల్బణం 42 నెలల గరిష్టానికి చేరిక
- చమురు సెగలు



న్యూఢిల్లీ : దేశ ప్రధాని మోడీ ఆర్థిక విధానాలు ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నాయి. ఇప్పటికే అధిక ధరలతో ప్రజలు ఆదాయాలు కోల్పోగా.. ఇటీవల పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంక్షోభం కారణంగా ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఏప్రిల్ నెలలో టోకు ధరల సూచీ (డబ్ల్యుపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఏకంగా 8.3 శాతానికి ఎగబాకింది. భారత ఆర్థిక వ్యవస్థ రికార్డుల్లోనే హోల్‌సేల్ ద్రవ్యోల్బణం ఇంత వేగంగా పెరగడం ఇదే మొదటిసారని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ బార్క్లేస్ పేర్కొంది. పశ్చిమ ఆసియా యుద్ధం కారణంగా ముడి చమురు దిగుమతులు భారత్‌కు భారంగా మారాయి.

# అగ్రస్థానంలోనే బుమ్రా



దుబాయ్: టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన జాబితాలో బుమ్రా 879 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. గత ఏడాది నవంబర్ నుంచి భారత్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడనప్పటికీ బుమ్రా పాయింట్ల పరంగా తన స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం. బుమ్రా తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ స్టార్క్ 2వ స్థానంలో, న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ మూడో స్థానంలో ఉన్నారు. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ టాప్-10లో ఉన్నాడు.

# అండగా ఉంటాం

- మామిళ్లపల్లి రైతులకు జగన్ హామీ
- తమను కొట్టి ఎదురు కేసులు పెట్టించారని రైతుల ఆవేదన.




అమరావతి బ్యూరో అండగా ఉంటామని మామిళ్లపల్లి రైతులకు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రోదల్భంతో రైతులపై అక్రమ కేసులు పెట్టారని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంబటి మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఉదయం రైతులతో కలిసి ఆయన తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో జగన్‌ను కలిశారు. పండించిన మొక్కజొన్నను గోడౌన్లో ఉంచుకుంటే దాన్నిపై టిడిపి కార్యకర్తలు వందలమంది ఎమ్మెల్యే ప్రోద్బలంతో దాడిచేసి ధ్వంసం చేశారని జగన్‌కు వివరించారు. వారికి అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. అనంతరం మురళీకృష్ణ మీడియాతో మాట్లాడారు. మామిళ్లపల్లికి చెందిన రైతు సోదా సముద్రయ్య రేకుల షెడ్డును పగులగొట్టడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. తర్వాత ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రోద్బలంతో 14 మంది రైతులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెట్టించారని తెలిపారు. రైతులపై టిడిపి నేతలు దాడి చేయడమే కాకుండా వైసిపికి చెందిన ఐదుగురు మహిళలపైనా కేసులు పెట్టించారని తెలిపారు.

# మహానాడు నిర్వహిద్దాం

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో చర్చ

నెల్లూరు ప్రతినిధి : మహానాడును ఎలా నిర్వహించాలనే చర్చ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో నెల్లూరులో గురువారం జరిగింది. కొడవలూరు మండలం రేగడిచెలిక ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో టిడిపి మహానాడు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. పల్లా శ్రీనివాసరావు గురువారం తొలిసారి నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయానికి విచ్చేశారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర కలిసి టిడిపి కార్యాలయంలో మహానాడు కమిటీలతోనూ, నాయకులతోనూ సమావేశమ య్యారు. ప్రధాని మోడీ పొదుపు సూక్తులపై ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. ఇంధన పొదుపు, వాహనాలను తగ్గించడం, భోజనాలు తగ్గించడం తదితర అంశాలపై చర్చించారు. మహానాడు మూడు రోజులు నిర్వహించాలా? లేదా రెండు రోజులే జరపాలా? బహిరంగ సభ జరపాలా? వద్దా? అనే అంశాలపైనా అభిప్రాయ సేకరణ జరిగింది. మహానాడుకు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా వసతులు, ఇతర సౌకర్యాల కల్పనపై సుదీర్ఘ చర్చ జరిగింది.

# కొలువులు -వైద్యసేవలు



-విద్యుత్ శాఖలో 135 ఏఈఈ పోస్టులు జిల్లావాసుల ముంగిటకే '104' డయాగ్నస్టిక్స్..
-ఉచితంగా 41 రకాల పరీక్షలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జిల్లా ప్రజలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు పలు ప్రయోజనాలను చేకూర్చనుంది. మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, హాజరైన డిప్యూటీ సీఎం పవన్, మంత్రి అచ్చెన్న తదితరులు. కేబినెట్ నిర్ణయాలతో జిల్లావాసులకు ప్రయోజనాలెన్నో..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జిల్లా ప్రజలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు పలు ప్రయోజనాలను చేకూర్చనుంది. ఉద్యోగావకాశాలు పెంచడంతోపాటు, పరిశ్రమలకు ఊతమిచ్చేలా ఉన్నాయి.

# ఉన్నత మార్కులు సాధించిన కురువ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసులు సమక్షంలో ఉన్నత మార్కులు సాధించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్, కురువ సంగం విద్యార్థులకు ఆదివారం నాడు ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యుడు కే పాపారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఆదివారం నాడు కర్నూలు పట్టణం పెదపాడు రోడ్డులో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ పక్కన ఉన్న శ్రీ బీర లింగేశ్వర స్వామి ప్రాంగణం నందు కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో (రెండో సంవత్సరంలో)ఉన్నత మార్కులు సాధించి ఎంపిక కాబడిన విద్యార్థులకు కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం ఆధ్వర్యంలో మేమేంటో ప్రతిభ పురస్కారం బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ కులస్తుల విద్యార్థుల తల్లిదండ్రులు, కురువ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంగా విజయవంతం చేయాలని వారు కోరారు.

# వడ్డెర్లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయండి

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ప్రభుత్వం వడ్డెరలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని వడ్డెర సంఘం నాయకులు మంజుల సుబ్బరాయుడు , సంఘం నాయకుడు మంజుల జనార్ధన్, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా వెంకటేశ్వర్లు చల్ల , ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నంద్యాల పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ తరతరాల నుండి వడ్డే పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న వడ్డెరలను వాడుకుంటున్నారే కానీ మా బాగోవులను ఏ ప్రభుత్వం కూడా మాకు ఎటువంటి సబ్సిడీ రుణాలు ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భవన నిర్మాణం పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వం మాపై దయవుంచి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వడ్డెర కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . రాష్ట్రంలోని వడ్డెర్లకు ఉపాధి లాగేస్తున్నారని, ఉపాధి కలిగించాలని వడ్డెర రజాగలం రాష్ట్రంలోని వడ్డెర్ల ఉపాధిని లాగేస్తుంటే ప్రస్తుతం గతంలో వడ్డెరలకు ప్రత్యేక జీవోలతో హక్కులు కలిగి ఉన్నారని అన్నారు. అటువంటి జీవోలను తొలగించి వడ్డెర్లకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అయితే ప్రస్తుతం ప్రవేశపెడుతున్న వడ్డెర సొసైటీలకు ఇస్తున్న రాయితీలతో వడ్డెర కొంత వేరా ఉపసమానం కలిగేటట్టుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సీనరీస్లో 50% రాయతీతో వడ్డెర సొసైటీలకు ఇవ్వడం ద్వారా ఉపాధి కలిగించిన ప్రభుత్వానికి రాష్ట్ర వడ్డెళ్ల తరఫున



ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది పైగా ఉన్న వడ్డెర్లు సామాజిక ఆర్థికంగా రాజకీయముగా విద్యా పరంగా ఇటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వాలు వడ్డెర్ల కోసం ఉన్న జీవోలను తిరిగి ఇవ్వడం ద్వారా కొంత కొంతవరకు మేలు జరుగుతుందని అన్నారు .ఈ సమావేశంలో సంపంగి మద్దిలేటి, సంపంగి జమ్ములయ్య, గొడ్డెళ్ల శంకర్, నారాయణ, సురేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు .ఇట్లు ఆంధ్ర ప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా వెంకటేశ్వర్లు చెల్లె

# పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం సహించను -నగరపాలక కమిషనర్





**నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**

**విధులకు ఆలస్యంగా వచ్చిన 9 మంది సిబ్బంది వేతనాలు కోత**

**వ్యాపారస్తులు బిన్ పెట్టుకోకపోతే జరిమానా**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరంలో చేపట్టే పారిశుద్ధ్య పనుల్లో అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 2వ శానిటేషన్ డివిజన్ నందు కమిషనర్ మస్టర్ తనిఖీ చేశారు. 4, 5వ వార్డుల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విధులకు ఆలస్యంగా హాజరైన 9 మంది సిబ్బంది వేతనాలు కోత విధించాలని శానిటేషన్ ఇంస్పెక్టర్‌నీ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి ఒత్తిడులు వచ్చినా పట్టించుకోవద్దని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి పనిని పిన్ టు పిన్ పాయింట్‌గా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విధులు ముగిసే సమయంతో పాటు మధ్యాహ్న సమయంలో కూడా స్వయంగా తనిఖీలు నిర్వహిస్తానని హెచ్చరించారు. మస్టర్ వేసి ఇంటికే వెళ్లిపోతే ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని కఠినంగా హెచ్చరించారు. సిబ్బందికి అధికారుల ఆదేశాలు స్పష్టంగా తెలియజేయడం బాధ్యత కాదా? నాకే కాకమ్మ కథలు చెబుతారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాంబొట్ల గుడి వద్ద తుంగభద్ర తీరాన శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. మంగళిగేరి నందు నూతనంగా నిర్మించిన సాముహిక మరుగుదొడ్లు శుభ్రం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకోరావాలని ఆదేశించారు.అనంతరం కింగ్ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, వ్యాపారస్తులకు స్వచ్ఛత మరియు రహదారి ఆక్రమణలపై తొలగించి, పలు సూచనలు చేశారు. ప్రతి వ్యాపారి తమ దుకాణం వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, లేనిపక్షంలో జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. రహదారులపై ఆక్రమణలు లేకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అదేవిధంగా కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. వెంకటరమణ కాలనీలో మున్సిపల్ స్థలంలో, పాత పంప్‌హౌస్‌లో ఈ-ఆటోల పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎస్ఈ రమణమూర్తి, డిఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు రాజు, లోకేష్, జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు శాతం తగ్గింపుపై ఇంటి పన్ను చెల్లించండి

**ఉప మండలాధికారి శివ ప్రసాద్**

**దొర్నిపాడు మే 14 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో గల నివాసాలకు ఐదు శాతం తగ్గింపుతో మే నెల 31 లోపు చెల్లించాలని ఉప మండల అధికారి శివప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధివారిఆదేశాల మేరకురాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో మే 1 నుండి మే 31 వరకు పన్ను చెల్లించే వారికి 5% రిబేటు ఇవ్వడం జరుగుతుందనిఉప మండలాధికారి శివప్రసాద్ తెలిపారు,దొర్నిపాడు మండలంలో ఉన్న గ్రామ ప్రజలు ఈ అవకాశమును ఉపయోగించుకొని మీ ఇంటి పన్నులను మే 31 వ తేదీలోగ పంచాయతీలకి చెల్లించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 14 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలోని శ్రీముక్తేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి ముక్తేశ్వర స్వామి, లక్ష్మీ జనార్ధన స్వామి, పార్వతీదేవి, నంది విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విగ్రహ ప్రతిష్ట తోపాటు ధ్వజస్తంభ ఏర్పాటులో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని మేళతాళాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఏ నాగ ప్రసాద్ కార్యనిర్వాహకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, ఎస్సై జగన్మోహన్ పోలీస్ సిబ్బంది, అర్చకులు వెళ్లాల యజ్ఞరామయ్య శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దశల వారి ఆందోళనలు. సిపిఐ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**





నంద్యాల పట్టణంలో నీ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు దశల వారి ఆందోళనలను నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు. పట్టణంలోని ఇంటి స్థ లాల అర్జీదారుల సమావేశం సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి పాల్గొన్నారు . అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు త్వరగా కాలయాపన చేయకుండా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెండ్ల ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు . ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన అప్పటినుండి ఇప్పటికి నాలుగు సార్లు పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమైనది త్వరగా పట్టణంలో అనుకూలమైన స్థలంలో ఇంటి స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు . ఎందుకంటే నంద్యాల పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దశలవారీగా సచి వాల యాలలో ఎమ్మార్వో కార్యాలయంలో ఇల్లు లేని నిరు పేదలతో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రైతులకు యూరియా ఎరువుల కొరత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి

సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

జిల్లాలో రాబోవు ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని బ్లాక్ మార్కెట్ విక్రయాల నివారణతో పాటు ఆన్లైన్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ్ కుమారి గనియా కి డిమాండ్స్ కుడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి. కే భాస్కర్. రైతులు మదిలేటి. రమణ.జిలాని బాషా పాల్గొన్నారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రాబోయే ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు యూరియా ఎరువులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నామని ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులలో ఇరాన్‌హర్మోజ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఎరువుల దిగుమతులు మరియు సరఫరా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని . ఈ పరిస్థితుల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని అన్నారు . నంద్యాల జిల్లాలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడకుండా కింది చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కింది డిమాండ్లను అమలు చేయాలని కోరడమైనది 1.జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ దుకాణాల్లో యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలను ప్రతిరోజూ పరిశీలించుట. 2.రైతులకు ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోవుట. 3.బ్లాక్ మార్కెట్ విక్రయాలు, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలను నిరోధించుటకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయుట. 4.ప్రతి వారం మండల స్థాయిలో స్టాక్, అమ్మకాలు మరియు కొనుగోలు వివరాలను సమీక్షించుట. 5.రైతుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ లేదా ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు చేయులని కోరుతున్నారు.

# రెవిన్యూ సమస్యలపై విచారణ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 14:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తహసిల్దార్ పద్మావతమ్మ విచారణ చేపట్టారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్స్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి మండలంలో ఒక నెల ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు గత వారం కడమల కాల్వ గ్రామంలో తహసిల్దార్ పద్మావతమ్మ గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో ట్రాన్స్కో కు సంబంధించి ఒక ఫిర్యాదు, రెవిన్యూ కు సంబంధించి ఎనిమిది ఫిర్యాదులు అందాయి. అందిన ఫిర్యాదుల మేరకు తహసిల్దార్ గురువారం గ్రామంలో విచారణ నిర్వహించారు. వీటిలో రెండు స్మశానాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా అందిన నేపథ్యంలో, వారిని కూడా పిలిపించి విచారించారు. ఫిర్యాదులకు సంబంధించి త్వరలో పరిష్కారం మార్గాలను చూపుతామని తాసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, మండల సర్వేయర్ నాగప్రసాద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరమేశ్వరి తో పాటు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

ఈ సెంట్ శిక్షణలో ఎన్నికల అధికారులకు సమగ్ర మార్గనిర్దేశనం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుండి నిర్వహించిన " ఈసెంట్ ట్రైనింగ్" ఎన్నికల వీడియో కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ భారతి, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీష్ గార్గ్, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సంజయ్ కుమార్, డైరెక్టర్ జనరల్ (ఐటీ) డా. సీమా ఖన్నా పాల్గొని అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిఆర్ఓ రామునాయక్, ఎన్నికల విభాగ అధికారులు, సిబ్బంది తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కీలకమని పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రింటింగ్, ఫారాల పంపిణీ, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వంటి మూడు ప్రధాన దశలను వివరించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధీకరణకు ముందు ఈ-రోల్ ఫ్రీజ్ చేసే విధానం, అనంతరం ప్రీ-డ్రాఫ్ట్ మరియు పోస్ట్-డ్రాఫ్ట్ దశల్లో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, ఆన్‌లైన్ మాడ్యూల్స్ ద్వారా డ్రాఫ్ట్ రోల్ నవీకరణ చేపట్టే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మూడో దశలో ముసాయిదా ఈ-రోల్ ప్రచురణ, సాధారణ నోటీసుల జారీ, ఈ ఆర్ ఓ ల విచారణలు పూర్తి చేసి తుది ఓటరు జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమన్వయంతో నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా చర్యలను కూడా సమావేశంలో వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు లేదా జాబితాలో పేర్లు నమోదుకాని వ్యక్తులు సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈ ఆర్ ఓ) ధృవీకరణ అనంతరం తిరిగి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఓటరు జాబితాపై వచ్చే అభ్యంతరాలు, అప్పీళ్ల పరిష్కారానికి సంబంధించి మొదటి అప్పీల్‌ను జిల్లా ఎన్నికల అధికారి (డి ఈ ఓ) మరియు జిల్లా కలెక్టర్ వద్ద, రెండో అప్పీల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ( సి ఈ ఓ, ఏపీ) వద్ద పరిష్కరించే విధానాన్ని సమావేశంలో వివరించారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కార్పొరేట్ సహకారం అభినందనీయం







సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో నూతన మరుగుదొడ్ల సముదాయం ప్రారంభం.

విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం : కలెక్టర్ రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలుర హాస్టల్ -1 మరియు 2లకు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన పారిశుద్ధ్య వాతావరణం అందించాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ది రామ్‌కో సిమెంట్స్ లిమిటెడ్, కొలిమిగుండ్ల యూనిట్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా రూ. 14.53 లక్షల వ్యయంతో ఈ మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిర్మాణం ద్వారా హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన మరియు నాణ్యమైన పారిశుద్ధ్య వసతులు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి దోహదపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర రంగాల్లో సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో సిమెంట్స్ కొలిమిగుండ్ల యూనిట్ హెడ్ మీనాక్షి సుందరం, ప్రెసిడెంట్ (అడ్మినిస్ట్రేషన్) ఎస్. రామరాజ్, జనరల్ మేనేజర్ ప్రభాకర్, ఏజీఎం శోభన్ కుమార్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మేనేజర్ శ్రీనాగరాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారత అధికారి చింతామణి, కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ఈనెల 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఎమ్మెల్యే అఖిలప్రియతో కలిసి ప్రజా వినతులు స్వీకరించనున్న కలెక్టర్.

"వన్ మంత్ ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం.

మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజా సమస్యలపై అధికారుల సమీక్ష.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో ఈనెల 15వ తేదీన ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ అర్జీలు అందజేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కూటమి నాయకులు మేలుకొనకపోతే ఆదోని ఫ్యాక్షన్ జోన్ గా మారే ప్రమాదం

**ఎంహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆందోళన.**

**ఆదోని (పల్లె వెలుగు) :**




అదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వ్యవస్థలపై పూర్తిగా పట్టు సాధించకపోవడం, కూటమి నేతలు కూడా పరిపాలన మరియు పార్టీ కార్యకర్తల పై శ్రద్ధ ఉంచకపోవడం వల్ల ముఖ్యంగా గ్రామాల్లో తగాదాలు కొట్లాటలు ఎక్కువ కావటం దురదృష్టకరము. ఇలాగే కొనసాగితే ఆదోని నియోజకవర్గ రాబోయే రోజుల్లో ఫ్యాక్షన్ జోన్ గా మారే ప్రమాదం ఉందని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి వైసీపీ నుంచి వచ్చి బిజెపి పార్టీలో చేర్చుకుంటునటువంటి కొందరు నాయకులు పార్థసారథి గెలుపుకు పనిచేసిన టిడిపి కార్యకర్తల పై నాయకులపై దాడులు చేయడం దౌర్జన్యం చేయటం వల్ల రాబోయే రోజుల్లో ఆదోని నియోజకవర్గం లోని గ్రామాలు మరియు పట్టణంలోని కొన్ని వార్డులు కూడా ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలుగా మారి ఆదోని నియోజకవర్గ ఫ్యాక్షన్ జోన్ గా మారే ప్రమాదం లేకపోలేదు! కాబట్టి ఖచ్చితంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి కూటమి నాయకులు ఒక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల్లో సమావేశాలు చేసి కలిసి ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉంది. మరీ ముఖ్యంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తమ బిజెపి పార్టీలోకి చేరుతున్న వ్యక్తులకు ముందుగా కూటమి పార్టీలతో సమన్వయంతో సాగాలని కౌన్సెలింగ్ ఇచ్చిన తర్వాతే పార్టీలో చేర్చుకొని వారిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆదోనిలో పెరిగిపోతున్న దాడుల సంస్కృతి గురించి మేము రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులకు పోలీసు ఉన్నతాధికారులకు కూడా ఎంహెచ్పిఎస్ తరఫున ఫిర్యాదు చేస్తున్నాం. మరోపక్క వివిధ పార్టీల కార్యకర్తలు కూడా ప్రాణం విలువ తెలిసి శాంతియుత జీవనం యొక్క అవసరం గుర్తించి ప్రశాంతంగా బతికితేతాము తమ కుటుంబాలు అభివృద్ధి గురించి ఆలోచించి దాడులు ప్రతి దాడులకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తమకు ఏదైనా ప్రమాదం లేక భద్రత సమస్యలు ఉంటే పోలీసులకు, ఉన్నతాధికారులకు మీడియాకు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని మాలాంటి ప్రజాసంఘాల నాయకులు కూడా మీకు అండగా ఉంటామని ఆదోని గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు హామీ ఇస్తున్నాం . దాడులు ప్రతిదాడులవల్ల మీ భవిష్యత్తు మీ పిల్లల భవిష్యత్తు అంధకారమయి, జీవితాలు రోడ్డున పడేటువంటి ప్రమాదం ఉంది కాబట్టి శాంతియుత మార్గాన్ని అనుసరించాలని రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా మీ హక్కులు సాధించుకోవాలని ఆదోని నియోజకవర్గప్రజలకు నా విజ్ఞప్తి.ఆదోని నియోజకవర్గంలో శాంతియుత పరిస్థితులు కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆలూరు నూర్ అహ్మద్ , యం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి.

# నంద్యాల పట్టణ ప్రజలకు అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ విజ్ఞప్తి





**ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్‌తో మీ ఇంటికి రక్షణ.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, పట్టణంలో దొంగతనాల నివారణకు మరియు ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు 'లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్' (ఎల్ హెచ్ ఎం ఎస్) అనే వినూత్న కార్యక్రమాన్ని రేపటి నుండి నంద్యాల సబ్ డివిజన్‌లో ప్రారంభిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్, ఐపీఎస్ ప్రకటించారు. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో దొంగతనాలకు అవకాశం లేకుండా ఈ వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ వినియోగం మరియు ప్రయోజనాలు: యాప్ డౌన్లోడ్: ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్ హెచ్ ఎం ఎస్ ఏపీ పోలీస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలి. రిక్వెస్ట్ పంపడం: మీరు ఇల్లు వదిలి బయటకు వెళ్లేటప్పుడు, ఏ తేదీ నుండి ఏ తేదీ వరకు ఇంటికి తాళం వేసి ఉంటుందో యాప్ ద్వారా 'వాచ్ రిక్వెస్ట్' పంపాలి. సిసిటివి ఏర్పాటు: మీ రిక్వెస్ట్ అందిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి సిబ్బంది మిమ్మల్ని సంప్రదించి, మీ ఇంటి వద్ద ఉచితంగా అధునాతన సిసిటివి కెమెరాను ఏర్పాటు చేస్తారు. లైవ్ మానిటరింగ్: ఈ కెమెరాలు మోషన్ డిటెక్షన్ సెన్సార్లతో పనిచేస్తాయి. ఇంటి వద్ద ఏ చిన్న అలజడి జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వెళ్తుంది, తద్వారా పోలీసులు తక్షణమే స్పందించి దొంగతనాలను అరికడతారు. వాట్సాప్ ద్వారా రిక్వెస్ట్: యాప్ అందుబాటులో లేని వారు పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154877890 కు సమాచారం అందించవచ్చు. అలాగే 'మనమిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా రిక్వెస్ట్ పంపవచ్చు. ముఖ్య సూచనలు: ప్రస్తుతం మా వద్ద పరిమిత సంఖ్యలో కెమెరాలు ఉన్నందున, ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రజలు తమ ఇళ్ల వద్ద సొంతంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు వీలైతే తలుపులకు మోషన్ సెన్సార్ అలారమ్స్ అమర్చుకోవాలని సూచించారు. బయట ఊళ్లకు వెళ్లేటప్పుడు విలువైన నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా నమ్మకస్తుల వద్ద లేదా బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలని కోరారు. నంద్యాల పట్టణ మరియు శివారు ప్రాంతాల ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసులకు సహకరించాలని అడిషనల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి -కలెక్టరేట్ వద్ద విఒఎల ధర్నా

**ఏలూరు అర్బన్**




వెలుగు విఒఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి వెలుగు విఒఎ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు జిల్లావ్యాప్తంగా విఒఎలు హాజరయ్యారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కె.సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనలో కీలకంగా పని చేస్తున్న విఒఎలకు కనీస వేతనాలు పెంచకుండా పని చేయించుకోవడం దారుణమన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధి ఇన్సెంటివ్స్, బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే విఒఎల సమస్యలు పరిష్కరించాలని, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు, డిఆర్‌డిఎ పీడీకి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పార్వతి, ఉపాధ్యక్షులు విజయకుమారి, ఇందిరా, లక్ష్మీదేవి, లలిత కుమారి, కుమారి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మే 14):--**



బేతంచెర్ల మండలం ఆర్.ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానం శ్రీ స్వామివారికి,అమ్మవారికి భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు గురువారం14-05-2026 తేదీన జరిగింది.ఈ లెక్కింపు తేదీ31-03-2026నుండి 13-05-2026వరకు 44రోజులకు గాను రూ.48,75,058/-నగదు, 21గ్రాముల బంగారం, కేజీ 1.210గ్రాముల వెండి వచ్చింది.ఈ లెక్కింపు ఉప కమిషనర్& కార్యనిర్వాహణ అధికారి ఎం.రామాంజనేయులు ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ తనకి అధికారి డి. రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది.ఈ హుండీ లెక్కింపు బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవాసమితి సభ్యులు మరియు డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దిలేటి స్వామి సేవాసమితి సభ్యులు, వాసవి సేవాసమితి సభ్యులు, మరియు అమ్మవారి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంధివేములలో ఘనంగా ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చరిత రెడ్డి ప్రత్యేక భూమి పూజ





**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం గ్రంధివేముల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు, మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు ఎస్ వి మోహన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు, గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయానికి ఆలయ నూతన నిర్మాణ కోసం భూమి పూజ వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ ఆలయానికి దాదాపు కోటి రూపాయలు తో నిర్మాణ పనులు త్వరలో చేపట్టేందుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ,ఈ కార్యక్రమం లొ మండల నాయకులు గ్రామ నాయకులు ఈశ్వర్ రెడ్డి ,శివారెడ్డి ,షణ్ముఖ రెడ్డి ,పంట రామచంద్ర రెడ్డి, బిడుదురీ రమణారెడ్డి, స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ , కృష్ణ యాదవ్, మండల అధికారులు వాసుదేవ గుప్తా, తాసిల్దార్ వెంకటరమణ గ్రామ సచివాలయం సిబ్బంది, మండల నాయకులు టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు చివరి తేదీ

**బేతంచర్ల (మే 14) పల్లెవెలుగు :--**




ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశం కోరుతూ ఆన్లైన్లో అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి ఈ రోజు అనగా 15.5.2026 తో సమయం ముగుస్తుందని ఇదే చివరి తేదీ కావున బేతంచెర్ల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించుకోగలరని ప్రిన్సిపల్ మరియా దాస్ తెలియజేశారు.

# వివాహానికి హాజరైన మాజీ ఎంపీ, చైర్మన్, వైసిపి నాయకులు



పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మే 14) :--

బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు పాణ్యం టైలర్ ఆనంద్ & లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పి.గోవర్ధన్, సింధు వివాహం బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీ లోని బి.ఎస్ మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినది.ఈ వివాహానికి హాజరైన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల సీనియర్ వైసిపి నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,సంజీవ నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## ఆళ్లగడ్డలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి -ఎంపీడీవో భాగ్యలక్ష్మి



రుద్రవరం. పల్లె వెలుగు :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయిలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రుద్రవరం ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మే నెల 15, 22, 30 తేదీలతో పాటు జూన్ 5వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మరియు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున, మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలపై అర్జీలు మరియు సంబంధిత పత్రాలతో హాజరై ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అనంత చీనీ రైతు ఆవేదన పట్టదా

మే14. పల్లె వెలుగు :



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాయలసీమను ఫ్రూట్ బాస్కెట్ గా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటల రైతులను ఆదుకునేందుకు ఉద్యాన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ కంపెనీలతో ప్రభుత్వం తరపున 2025లో అనంతపురంలో కాన్క్లేవ్ నిర్వహించారు. ఉద్యాన పంటలను అభివృద్ధి చేయండి, మిమ్ములను మేము ఆదుకుంటామని ముఖ్యమంత్రి రాయలసీమ రైతులకు హామీ ఇచ్చారు. కానీ నేడు అనంతపురం జిల్లాలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల నుండి 44 డిగ్రీలకు పెరిగాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లా చెరువులకు 74 టిఎంసీల నీటిని తరలించామని ఇరిగేషన్ అధికారులు ఘనంగా ప్రకటించారు. మరి ఎందుకని చెరువులు ఎండిపోతున్నాయి. అధికారులు చెప్పే మాటలకు, వాస్తవ పరిస్థితులకు ఎక్కడా పొంతన కుదరటం లేదు. భూగర్భ జలాలు ఎందుకని అడుగంటుతున్నాయో సమాధానం చెప్పే పరిస్థితిలో ప్రభుత్వ అధికారులు లేరు.ఫ్రూట్ బాస్కెట్ గా అభివృద్ధి చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలు ఎండమావిని తలపిస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో 2018-19 సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వం స్పందించి ట్యాంకర్ల ద్వారా నీళ్లను తోలేందుకయ్యే ఖర్చును భరించి రైతులకు అండగా నిలబడింది. గత ప్రభుత్వం లాగా నీళ్ల టాంకర్లకయ్యే ఖర్చును ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# మంజూరైన 96 కొత్త కోర్టులు త్వరగా పనిచేసేలా చూడండి





ప్రజల చెంతకు న్యాయ సేవలు

జీపీ, ఏజీపీ ల ఖాళీల భర్తీ

న్యాయ శాఖ సమీక్షలో మంత్రి ఎన్ఎండి ఫరూక్

న్యాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశం

అమరావతి .మే14. పల్లె వెలుగు:

న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా ప్రజలు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా చట్టాలపై, వాటిని వినియోగించడంపై ప్రజలలో చైతన్యం, అవగాహన కల్పించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలు,సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని అన్నారు. సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 2026-27 లో 96 క్రొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటు ను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇప్పటికే కొత్త కోర్టుల ప్రారంభోత్సవాలు జరిగాయని, వాటిని త్వరగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీపీ, ఏజీపీ ల ఖాళీలను భర్తీ చేయండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయ స్థానాల్లో ఖాళీగా ఉన్న జీపీ, ఏజీపీ ల పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని న్యాయశాఖ కార్యదర్శి, ముఖ్య అధికారులకు మంత్రి ఫరూక్ సూచించారు. జీపీ, ఏజీపీల పని తీరును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి సమీక్షించి ప్రభుత్వ ఇంట్రెస్ట్ ను కాపాడేలా, జాప్యం లేకుండా సత్వరంగా న్యాయం జరిగేందుకు కృషి చేసేలా చూడాలని అన్నారు. ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీని రూపొందించేందుకు జీఓఎం సమావేశాలు సకాలంలో నిర్వహించి జి ఓ ఎం సూచనల మేరకు త్వరగా రూపొందించాలని ఆదేశించారు.జ్యుడిషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం క్రింద ఎక్కువగా కేంద్ర నిధులు రాబట్టడానికి అన్ని చర్యలు చేపట్టి, కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# బైరెడ్డిపై క్రిమినల్ డిఫమేషన్ కేసు వేస్తా:

## మంత్రి టీజీ భరత్ ఆగ్రహం

రాజకీయాల్లో మాది మచ్చలేని కుటుంబం

జోకర్‌లా మారి అవాకులు చవాకులు పేలుతున్న సిద్ధార్థ రెడ్డి

అవినీతి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

2029లో దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు.. వైసీపీ నేతకు సవాల్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రాజకీయాల్లో దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న తమ కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా హెచ్చరించారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తనపై చేసిన అవినీతి ఆరోపణలపై మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా బైరెడ్డిపై సివిల్ మరియు క్రిమినల్ డిఫమేషన్ (కరువు నింద) కేసులు దాఖలు చేయబోతున్నట్లు ప్రకటించారు. మచ్చలేని రాజకీయ ప్రస్థానం మాది: "టీజీ కుటుంబం అంటే కర్నూలు రాజకీయాల్లో ఒక బ్రాండ్. నా తండ్రి టీజీ వెంకటేష్ రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజాసేవలో ఉన్నారు. ఆయన వారసత్వంగా, అదే నిజాయితీతో నేను కూడా రాజకీయాల్లోకి వచ్చాను. మా ప్రత్యర్థులకు కూడా తెలుసు టీజీ కుటుంబం ఎంతటి నిబద్ధతతో ఉంటుందో. ఎన్నికల సమయంలోనూ మాపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేదు. అలాంటిది ఉనికి కోసమో, పేపర్లలో హైలైట్ అవ్వడానికో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఒక జోకర్‌లా మారి అవాకులు చవాకులు పేలడం హాస్యాస్పదం" అని మంత్రి ఎద్దేవా చేశారు. దమ్ముంటే 2029లో నాపై పోటీ చేయి: బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సొంత పార్టీలోనే విలువ లేదని, ఆయన కేవలం మాట్లాడటానికే తప్ప పనికి పనికిరాడన్న విషయం వైసిపి అధిష్టానానికి తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. "బైరెడ్డికి నిజంగా చేతనైతే, దమ్ముంటే 2029 ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుని నాపై పోటీ చేయాలి. అప్పుడు ప్రజలే ఎవరి సత్తా ఏంటో తేలుస్తారు. దిగజారి రాజకీయం చేయడం వైసీపీ డీఎన్ఏలోనే ఉంది. కోట్లు దోచుకున్నానంటూ నాపై చేసిన వ్యాఖ్యలకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని టీజీ భరత్ హెచ్చరించారు. అభివృద్ధే నా లక్ష్యం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలు అభివృద్ధి కోసం, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడం కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. "నేను మంత్రి హోదాలో ఎప్పుడూ అభివృద్ధి గురించే మాట్లాడతాను తప్ప, అనవసరంగా ప్రత్యర్థులను టార్గెట్ చేయను. మా పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ సైలెంట్‌గా డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టాను. కానీ, నా సైలెన్స్‌ను చేతకానితనంగా భావించి ఇష్టానుసారంగా మాట్లాడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే న్యాయ నిపుణులతో చర్చించి బైరెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు.

# నీట్ రద్దు: వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం

మే14. పల్లె వెలుగు :



దేశంలో వైద్య విద్యకు ప్రవేశ ద్వారంగా భావించే నీట్-యు.జి పరీక్ష మళ్లీ వివాదాల కేంద్రమైంది. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో 2026 నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ) రద్దు చేయడం కేవలం ఒక పరీక్ష రద్దు మాత్రమే కాదు! ఇది భారత విద్యా వ్యవస్థలో పెరుగుతున్న అవినీతి, పరిపాలనా నిర్లక్ష్యం, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి ప్రతీకగా మారింది. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల కష్టానికి పరీక్ష హాలులో సమాధానాలు రాస్తే, వ్యవస్థ మాత్రం ప్రశ్నాపత్రాలను "మార్కెట్ వస్తువుల"లా అమ్ముకునే స్థితికి దిగజారడం అత్యంత ప్రమాదకరం. దేశవ్యాప్తంగా 22 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొనే ఈ పరీక్షలో అవకతవకలు బయటపడటం యాదృచ్ఛికం కాదు. ఇది చాలాకాలంగా పేరుకుపోతున్న వ్యవస్థాగత వైఫల్యాల ఫలితం. పరీక్షల నిర్వహణలో సాంకేతిక లోపాలు, పేపర్ భద్రతలో నిర్లక్ష్యం, ప్రైవేట్ మాఫియాల జోక్యం, రాజకీయ రక్షణ ఇ ఇవన్నీ కలిసి ఒక "ఎగ్జామ్ ఇండస్ట్రీ"గా మారిపోయాయి. నీట్‌లో తరచూ అవకతవకలు. నీట్ పరీక్ష దేశంలోని అత్యంత తీవ్రమైన పోటీ పరీక్షల్లో ఒకటి. ప్రభుత్వ మెడికల్ సీట్ల సంఖ్య తక్కువగా ఉండగా, అభ్యర్థుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. ఈ తీవ్రమైన పోటీని కొందరు అక్రమ వ్యాపారంగా మార్చుకున్నారు. కోచింగ్ మాఫియా, మధ్యవర్తులు, స్థానిక అధికారుల కలయికతో "పేపర్ లీక్ నెట్‌వర్క్‌లు" ఏర్పడుతున్నాయి. పరీక్షా కేంద్రాల ఎంపికలో పారదర్శకత లేకపోవడం, ప్రశ్నాపత్రాల రవాణా సమయంలో భద్రతా లోపాలు, డిజిటల్ పర్యవేక్షణలో బలహీనతలు లీకేజీలకు మార్గం సుగమం చేస్తున్నాయి. వివాదాల్లో చిక్కుకున్నాయి. సి.యు.ఇ.టి లో సాంకేతిక లోపాలు, పరీక్షల వాయిదాలు, సర్వర్ సమస్యలు, బయోమెట్రిక్ వైఫల్యాలు ఇ ఇవన్నీ సంస్థ సామర్థ్యంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తాయి. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు; ఇది రాజకీయ బాధ్యతారాహిత్యం కూడా. పరీక్షా వ్యవస్థలో జరిగిన తప్పులకు ఉన్నతాధికారులు బాధ్యత వహించిన సందర్భాలు చాలా అరుదు. సాధారణంగా చిన్న స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసి వ్యవహారాన్ని ముగిస్తారు. కానీ అసలు నెట్‌వర్క్‌ను బయటపెట్టే చిత్తశుద్ధి కనిపించదు.

# రెడ్ బుక్ పాలన సాగనివ్వం -పోలీసుల అరాచకాలు నశించాలి







**కర్నూలులో వైఎస్సార్‌సీపీ భారీ ధర్నా: అక్రమ అరెస్టులపై గర్జించిన నేతలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలకు, పోలీసుల అతి ఉత్సాహానికి వ్యతిరేకంగా కర్నూలు నగరం సమరక్షేత్రంగా మారింది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ, అర్ధరాత్రి అరెస్టులతో భయోత్పాతం సృష్టిస్తున్న తీరును నిరసిస్తూ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ధర్నా చేపట్టాయి. ఘటనల నేపథ్యం: పోలీసుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం కర్నూలు యువజన విభాగ నాయకుడు బాలును అక్రమంగా అరెస్టు చేసేందుకు మూడవ పట్టణ పోలీసులు ఆయన నివాసానికి వెళ్లారు. పోలీసుల బెదిరింపులు, వేధింపులకు తాళలేక సదరు నాయకుడు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. మరోవైపు, సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారనే నెపంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త సన నరసింహను ఎటువంటి నోటీసులు లేకుండా తెల్లవారుజామున అరెస్టు చేయడంపై పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ ధర్నా కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అగ్రనేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు: జక్కంపూడి రాజా (రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు) ఎస్వీ మోహన్ రెడ్డి (కర్నూలు జిల్లా అధ్యక్షులు) బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి (రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్) హాఫీజ్ ఖాన్ (మాజీ ఎమ్మెల్యే) కోట్ల హర్షవర్ధన్ రెడ్డి (కోడుమూరు సమన్వయకర్త) డాక్టర్ ఆదిమూలపు సతీష్ (కోడుమూరు ఇంచార్జ్) ఇతర ముఖ్య నేతలు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, అహ్మద్ అలీ ఖాన్, కాటసాని ఓబుల్ రెడ్డి, బుట్టా ప్రతూల్ తదితరులు పాల్గొన్నారు. నేతల హెచ్చరిక: "ఎంత తొక్కితే అంత బలంగా పైకి లేస్తాం" ధర్నాను ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికార మదంతో కళ్లు మూసుకుపోయి వ్యవహరిస్తోంది. ఒక యువకుడి ఆత్మహత్య లేఖలో ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడి పేరు ఉన్నా పట్టించుకోని పోలీసులు, కేవలం పోస్ట్ పెట్టారనే సాకుతో మా కార్యకర్తలపై విరుచుకుపడుతున్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ పోలీసులను అడ్డుపెట్టుకొని వైఎస్సార్‌సీపీని అణగదొక్కాలని చూస్తే అది పగటి కలగానే మిగిలిపోతుంది." అని హెచ్చరించారు. ముఖ్య అంశాలు: పక్షపాత ధోరణి: ఐటీడీపీ నేతలపై ఆధారాలున్నా చర్యలు తీసుకోకపోవడంపై ధ్వజం. ఖండన: ఎటువంటి కంప్లైంట్ లేకుండా తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. హెచ్చరిక: కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని, న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో కర్నూలు వీధులు వైఎస్సార్‌సీపీ జెండాలతో నిండిపోయాయి. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటాయి.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారుల నియామకం:జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**కేసముద్రం, పల్లె వెలుగు మే 14:**



మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని 25 కేంద్రాలకు 25 మంది ప్రత్యేక అధికారులను నియమించి, కొనుగోలు చేసిన మొక్కజొన్నలను వెంట వెంటనే రైస్ మిల్లులకు గోదాములకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, పౌర సరఫరాలు, పోలీస్, 25 మంది ప్రత్యేక అధికారులు, లారీ కాంట్రాక్టర్స్, అన్ని విభాగాల సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 25 మక్కల కొనుగోలు కేంద్రాలను 25 మంది జిల్లాస్థాయి సీనియర్ అధికారులు, ఎంపీడీవోలు తదితర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులను నియమించి క్షేత్రస్థాయిలో వెంట వెంటనే చర్యలు తీసుకొని కొనుగోలు చేసిన మక్కలను సంబంధిత గుర్తించిన మిల్లులు, గోడౌన్స్ లకు తరలించాలని, లారీ కాంట్రాక్టర్స్ తోపాటు ఇతర సదుపాయాలు ట్రాక్టర్స్, డీసీఎం తదితర వాహనాల ద్వారా నిరంతరం షిఫ్టులవారీగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో 59.202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తరలించినట్లు తెలిపారు. పోలీస్, రవాణా శాఖ అధికారుల సమన్వయంతో గోదాములలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి, స్వాధీన పరచుకొని మక్కలను వెంటవెంటనే షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేసినట్లు ప్రత్యేక అధికారులు కూడా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ఉంటూ సమీక్షించుకొని ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి ధాన్యం, మక్క జొన్న కొనుగోళ్ల నిర్వహణపై ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విలేకరులకు రెండు పడకల ఇళ్లు మంజూరు చేయాలి


**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత.**

**కేసముద్రం, మే 14 పల్లె వెలుగు**



కేసముద్రం మండల విలేకరులు గురువారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి రెండు పడకల ఇళ్ల కోసం వినతి పత్రం అందజేశారు. అర్పణపల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎంపీ నరేందర్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం పని చేస్తున్న విలేకరులకు ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు పడకల ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలని, విలేకరుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న విలేకరుల సేవలు వెలకట్టలేనివి. విలేకరుల సమస్య తన దృష్టికి వచ్చిందనీ, విలేకరులకు రెండు పడకల ఇళ్లు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి విలేకరికి ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ స్పందనపై విలేకరులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంధసిరి యాకన్న, విలేకరులు చాగంటి శ్రీనివాస్, విక్రమ్, మహేందర్, ఉమేష్, జన్ను శ్రీనివాస్, సతీష్ తదితర విలేకరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ







**నంద్యాల ప్రతినిధి. మే 14 (పల్లె వెలుగు ) :**

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఇమ్మడి సావిత్రి, లయన్ ఇమ్మడి రామకృష్ణ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కుమారుడు మోక్షజ్ఞ , కూతురు యజ్ఞప్రియ కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు , లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ నాగరాజు, ట్రెజరర్ జనార్ధన్, లయన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం -పరిశీలించిన సిపిఐ బృందం



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండలంలోని చిన్న కంబలూరు మెట్ట నుండి సిరివెళ్ల సమీపంలోని వక్కిలేరు వాగు వరకు నూతన రహదారిని వేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రజా సేకరణ సంతకాలతో విన్నవించడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి నూతన రహదారిని సంబంధిత అధికారులు పనులను చేపట్టారు . ఇందులో భాగంగానే గురువారం నూతనంగా వేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన రోడ్డు ఏర్పాటుకు సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు, ఎస్ ఆర్ కె కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నూతన రోడ్డు నిర్మాణం పనులను ప్రజలకు ఉపయోగపడేలా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పనులను చేపట్టాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి బాల నరసింహుడు , పెద్ద కంబలూరు గ్రామ శాఖ కార్యదర్శి ఏ నాగ నరసింహుడు, పార్టీ సభ్యులు పుల్లయ్య, రాజన్న ,పాములేటి , వెంకటేష్, వెంకటేశ్వర్లు , సత్యనారాయణ, క్లైమెంట్ ,రసూల్ పాల్గొన్నారు

## దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి



కేసముద్రం, మే 14

:కేసముద్రం మండలంలోని ఆర్పణపల్లి గ్రామంలో గురువారం రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డి ముగ్గురు దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారిని అభినందిస్తూ, దివ్యాంగులు ఎవరిమీద ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలి. వాహనాలు మీ ఉపాధికి, రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయి. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి. దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సహాయం అందేలా చూస్తానని తెలిపారు. వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాలతో తమ జీవితానికి కొత్త వెలుగు వచ్చింది. ఇక మేము స్వేచ్ఛగా తిరగగలమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, అర్పణపల్లి గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి, ఉపసర్పంచ్ కంచ రాధిక శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు రేణుక, హన్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల పటిష్టతకే విద్య వారోత్సవాలు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





కేసముద్రం, మే 14

విద్యాసంస్థల అభివృద్ధి, పటిష్టత కోసం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. గురువారం కల్వల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మార్కెట్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, గ్రామ సర్పంచి వేల్పుల సుజాత రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని రంగాలలో కంటే విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. బడిబాట కార్యక్రమం బడి మానేసిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మంచి ఉద్దేశంతో విద్యార్థులు విద్యను అభ్యసించే వీలుగా ఉంటుందని వార్డు సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హార్మూజ్ జలసంధిని దాటిన భారత్ నౌకలు

**అమెరికా ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు**

**శాంతి ఒప్పందంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం**



న్యూఢిల్లీ, పల్లె వెలుగు మే 14:

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త వెలువడింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి భారత దేశానికి వంటగ్యాస్ సరఫరా చేస్తున్న రెండు భారీ నౌకలు వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన హార్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ప్రపంచ ఇంధన వాణిజ్యానికి గుండెకాయ వంటి ఈ సముద్ర మార్గంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, రవాణా వ్యవస్థ క్రమంగా పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తోంది. భారత ఇంధన అవసరాల దృష్ట్యా ఈ నౌకల సురక్షిత ప్రయాణం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే 'సిమి' అనే ఎల్‌పీజీ నౌక గురువారం నాడు సురక్షితంగా ఒమన్ గల్ఫ్ ప్రాంతంలోకి ప్రవేశించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ ప్రయాణ సమయంలో నౌక తన ట్రాన్స్‌పాండర్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు నౌకాయాన వర్గాలు వెల్లడించాయి. ఈ నౌక ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టు నుంచి గుజరాత్‌లోని కాండ్లా నౌకాశ్రయానికి వంటగ్యాస్ లోడ్‌తో వస్తోంది. క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత సరఫరా గొలుసు చెక్కుచెదరకుండా ఉండటం గమనార్హం. మరోవైపు యూఏఈలోని రువాయిస్ రిఫైనరీ నుంచి బయలుదేరిన 'ఎన్వీ సన్‌షైన్' అనే మరో నౌక కూడా జలసంధిని దాటిన తర్వాత తన సిగ్నల్స్‌ను నిలిపివేసింది. ఈ నౌక కర్ణాటకలోని మంగళూరు రేవుకు చేరుకోవాల్సి ఉంది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ మార్గంలో ప్రయాణించే నౌకలు శత్రువుల కంటపడకుండా ఉండేందుకు ఇలాంటి సాంకేతిక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. భారత్‌కు అవసరమైన ముడిచమురు ఎల్‌ఎన్‌జీ రవాణాలో అధిక భాగం ఈ మార్గం నుంచే జరుగుతుంది. రాజకీయ పరిణామాల విషయానికి వస్తే ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు ప్రస్తుతం క్లిష్ట స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందిస్తూ శాంతి ఒప్పందంపై ఇరాన్ పంపిన సమాధానం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తన అభిప్రాయాలను అమెరికాకు తెలియజేసింది. చర్చలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కలవరపెడుతోంది. ప్రస్తుతం హార్మూజ్ జలసంధి ప్రాంతంలో భద్రతను పర్యవేక్షిస్తున్న దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. భారత్ తన ఇంధన భద్రత కోసం నిరంతరం దౌత్యపరమైన చర్చలు జరుపుతూనే ఉంది. ఈ మార్గం గుండా సరఫరా నిలిచిపోతే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి శాంతి ఒప్పందం కుదిరితేనే వాణిజ్య నౌకల రాకపోకలు భయం లేకుండా సాగుతాయి.యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ మార్గంలో ప్రయాణించే నౌకలు శత్రువుల కంటపడకుండా ఉండేందుకు ఇలాంటి సాంకేతిక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. భారత్‌కు అవసరమైన ముడిచమురు ఎల్‌ఎన్‌జీ రవాణాలో అధిక భాగం ఈ మార్గం నుంచే జరుగుతుంది. రాజకీయ పరిణామాల విషయానికి వస్తే ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు ప్రస్తుతం క్లిష్ట స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందిస్తూ శాంతి ఒప్పందంపై ఇరాన్ పంపిన సమాధానం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తన అభిప్రాయాలను అమెరికాకు తెలియజేసింది. చర్చలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కలవరపెడుతోంది. ప్రస్తుతం హార్మూజ్ జలసంధి ప్రాంతంలో భద్రతను పర్యవేక్షిస్తున్న దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. భారత్ తన ఇంధన భద్రత కోసం నిరంతరం దౌత్యపరమైన చర్చలు జరుపుతూనే ఉంది. ఈ మార్గం గుండా సరఫరా నిలిచిపోతే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి శాంతి ఒప్పందంయుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ మార్గంలో ప్రయాణించే నౌకలు శత్రువుల కంటపడకుండా ఉండేందుకు ఇలాంటి సాంకేతిక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. భారత్‌కు అవసరమైన ముడిచమురు ఎల్‌ఎన్‌జీ రవాణాలో అధిక భాగం ఈ మార్గం నుంచే జరుగుతుంది. రాజకీయ పరిణామాల విషయానికి వస్తే ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు ప్రస్తుతం క్లిష్ట స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందిస్తూ శాంతి ఒప్పందంపై ఇరాన్ పంపిన సమాధానం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తన అభిప్రాయాలను అమెరికాకు తెలియజేసింది. చర్చలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కలవరపెడుతోంది. ప్రస్తుతం హార్మూజ్ జలసంధి ప్రాంతంలో భద్రతను పర్యవేక్షిస్తున్న దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. భారత్ తన ఇంధన భద్రత కోసం నిరంతరం దౌత్యపరమైన చర్చలు జరుపుతూనే ఉంది. ఈ మార్గం గుండా సరఫరా నిలిచిపోతే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి శాంతి ఒప్పందం ప్రస్తుతానికి భారత నౌకలు సురక్షితంగా బయటపడటం ఊరటనిచ్చే అంశం.

# ఎన్డీఆర్ఎఫ్‌కు ప్రెసిడెంట్స్ కలర్ అవార్డు

**జవాన్ల సాహసానికి అమిత్ షా ప్రశంసలు**

**ఘజియాబాద్‌లో ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రదానం**

**7 ప్రాంతీయ ప్రతిస్పందన కేంద్రాల ప్రారంభం**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ, పల్లె వెలుగు మే 14:



విపత్తుల సమయంలో ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు. గత రెండు దశాబ్దాలుగా 'ఆపద సేవా సదైవ సర్వత్ర' అనే నినాదాన్ని నిలబెడుతూ, ప్రపంచవ్యాప్తంగా సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ ఒక నమ్మకమైన చిహ్నంగా ఎదిగిందని ఆయన ప్రశంసించారు. గురువారం ఘజియాబాద్‌లోని ఎన్డీఆర్ఎఫ్ 8వ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా, ఆ దళానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ప్రెసిడెంట్స్ కలర్ అవార్డు'ను ప్రదానం చేశారు. జవాన్ల అకుంఠిత సాహసం, అంకితభావం మరియు నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తున్నట్లు హోం మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ ఏ ప్రకృతి విపత్తు సంభవించినా ఎన్డీఆర్ఎఫ్ జవాన్లు ముందుండి వేలాది ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన గుర్తు చేశారు. విపత్తు నిర్వహణలో భారత దేశం నేడు ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకుందని, అందులో ఈ దళం పాత్ర ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. జవాన్ల త్యాగాలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు. విపత్తుల సమయంలో మరింత వేగంగా స్పందించేందుకు వీలుగా హోం మంత్రి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతీయ ప్రతిస్పందన కేంద్రాల నిర్మాణానికి సంబంధించి ఈ-శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందులో ఆరు నూతన కేంద్రాలకు శంకుస్థాపన చేయగా, నిర్మాణం పూర్తయిన ఒక కేంద్రానికి ఈ-లోపణ చేశారు. ఈ కేంద్రాల ఏర్పాటు వల్ల మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయక బృందాలు అతి తక్కువ సమయంలో ఘటనా స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్‌ను ఆధునిక సాంకేతికత మరియు అత్యాధునిక పరికరాలతో బలోపేతం చేస్తోందని అమిత్ షా వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం దేశంలోనే కాకుండా, అంతర్జాతీయంగా ఇతర దేశాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా మన జవాన్లు వెళ్లి సహాయం అందిస్తున్నారని ఆయన గర్వంగా పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దళం యొక్క ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు మరియు కేంద్ర హోం శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవం అనంతరం జవాన్లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ ప్రాణనష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడమే తమ లక్ష్యమని హోం మంత్రి స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు మరియు కేంద్ర హోం శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవం అనంతరం జవాన్లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ ప్రాణనష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడమే తమ లక్ష్యమని హోం మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ ప్రాణనష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడమే తమ లక్ష్యమని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ-శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందులో ఆరు నూతన కేంద్రాలకు శంకుస్థాపన చేయగా, నిర్మాణం పూర్తయిన ఒక కేంద్రానికి ఈ-లోపణ చేశారు. ఈ కేంద్రాల ఏర్పాటు వల్ల మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయక బృందాలు అతి తక్కువ సమయంలో ఘటనా స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్‌ను ఆధునిక సాంకేతికత మరియు అత్యాధునిక పరికరాలతో బలోపేతం చేస్తోందని అమిత్ షా వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం దేశంలోనే కాకుండా, అంతర్జాతీయంగా ఇతర దేశాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా మన జవాన్లు వెళ్లి సహాయం అందిస్తున్నారని ఆయన గర్వంగా పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దళం యొక్క ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు మరియు కేంద్ర హోం శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవం అనంతరం జవాన్లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది.ఈ-శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందులో ఆరు నూతన కేంద్రాలకు శంకుస్థాపన చేయగా, నిర్మాణం పూర్తయిన ఒక కేంద్రానికి ఈ-లోపణ చేశారు. ఈ కేంద్రాల ఏర్పాటు వల్ల మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయక బృందాలు అతి తక్కువ సమయంలో ఘటనా స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్‌ను ఆధునిక సాంకేతికత మరియు అత్యాధునిక పరికరాలతో బలోపేతం చేస్తోందని అమిత్ షా వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం దేశంలోనే కాకుండా, అంతర్జాతీయంగా ఇతర దేశాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా మన జవాన్లు వెళ్లి సహాయం అందిస్తున్నారని ఆయన గర్వంగా పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దళం యొక్క ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు మరియు కేంద్ర హోం శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవం అనంతరం జవాన్లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. ఎన్డీఆర్ఎఫ్ సాధించిన ఈ గౌరవం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఆయన ముగించారు.

# తెలంగాణ రాష్ట్ర పెరిక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం

**పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది మంత్రి పొన్నం ప్రభాకర్**

**పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చైర్మన్, వైస్ చైర్మన్ల కృతజ్ఞతలు**

**హైదరాబాద్ పల్లె వెలుగు మే 14:**





తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ ఏర్పరిచి, పెరిక కుల అభివృద్ధికి సహకారం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరిక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డి.వి), వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ లు కృతజ్ఞతలు తెలియజేశారు . గురువారం హైదరాబాద్‌లోని బీసీ కార్పొరేషన్ భవనంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం హాజరైన పెరిక కుల బంధువులు, నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పెరిక కుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి పెరిక సమాజానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం పెరిక కుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పెరిక సమాజ అభివృద్ధి, యువత ఉపాధి, విద్య, సంక్షేమ కార్యక్రమాల అమలులో కార్పొరేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెరిక కుల బంధువులు, నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరిన్ని అభివృద్ధి అవకాశాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఘన సత్కారం ఈ సందర్భంగా హాజరైన పెరిక కుల బంధువులు, నాయకులు, కార్యకర్తలు ఇరువురు నాయకులను శాలువాలతో సత్కరించి, పూల బోకేలు అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ లు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర పెరిక సమాజం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహకారం ఉంటుంది – మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం అనంతరం నూతన చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డి.వి) గారు, వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ , కుల బంధువులతో కలిసి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవిని చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు గారు, వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ గారు ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఇరువురికి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మంచి సేవలు అందించాలని కోరారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు గారు, వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ లు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలం పెరిక సమాజానికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు– రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారి పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి అత్యంత ప్రతిభావంతమైన నాయకులకు చైర్మన్, చైర్మన్ పదవులను అందజేసిందని ఈ పెరిక కార్పొరేషన్ కు నిధులు కూడా మంజూరు చేసి కుల అభివృద్ధికి పాటుపడేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య, మాజీ అధ్యక్షులు దాసరి మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోశాధికారి సందెల లింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు, పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షులు డా. దొంగరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సుందరి వీరభాస్కర్, కో–చైర్మన్ చుంచు ఉషన్న, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అందె శ్రీనివాస్ రావు, పెరిక కుల సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్, వసతి గృహ కోశాధికారి బాల్దూరి రవి కుమార్, నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్, పెరికకుల వివాహ వేదిక కన్వీనర్ గోపతి కేశవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డా. బోలిశెట్టి సతీష్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు, కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షులు హసనాభాధ రాజేష్, ఎల్‌బి నగర్ గౌరవ అధ్యక్షులు దొంగరి నర్సింహారావు, ఎల్‌బి నగర్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రంశెట్టి రవీందర్, మల్కాజ్గిరి అధ్యక్షులు దిడ్డి రాజు తదితరులు వారి కార్యవర్గాలతో కలిసి పాల్గొన్నారు.

# కేరళ ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

- విలువల రాజకీయాలకు గుర్తింపుగా పదవి వచ్చిందన్న రేవంత్
- కేరళ అభివృద్ధికి తెలంగాణ సహకారం ఉంటుందని వెల్లడి

**హైదరాబాద్, మే 14**



కేరళ ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్కు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో సతీశన్ నాయకత్వంపై ప్రశంసలు వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా కేరళ ప్రజలకు సేవ చేస్తూ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న సతీశన్‌కు ముఖ్యమంత్రి పదవి రావడం సముచిత గుర్తింపని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి ప్రజలు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, అక్షరాస్యత రంగాల్లో కేరళ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేసే నాయకత్వం కేరళకు కొత్త దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య అభివృద్ధి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. కేరళ మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం పనిచేయాలని అభిలషించారు. దేశ అభివృద్ధిలో కేరళ కీలక పాత్ర కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.

# వరి ధాన్యం అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలి: ఎస్పీ కె నరసింహ



**చెక్ పోస్ట్ వద్ద నిరంతరం నిఘా**

**సూర్యాపేట క్రైమ్ మే 14 పల్లె వెలుగు**

వరి ధాన్యం అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. వరి ధాన్యం తరలింపులో రైతులకు పోలీసులు సహకారిగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల నుండి వరి ధాన్యం ఎగుమతి, మిల్లర్ల వద్ద దిగుమతి, వరి ధాన్యం రవాణా సౌకర్యం, వరి ధాన్యం అక్రమ రవాణా లాంటి అంశాలకు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. వరి ధాన్యాన్ని తరలించే విషయంలో వాహనాలు సమకూర్చడంలో రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలోకి అంతర్ రాష్ట్ర సరిహద్దు నుండి అక్రమంగా వరి ధాన్యం ప్రవేశించకుండా నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణా నిరోధించడంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల నందు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇసుక పిడిఎస్ బియ్యం పశువులు వరి ధాన్యం లాంటి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ రామారావు, డిసిఆర్బీ ఇన్స్ పెక్టర్ మగ్దుంఅలీ, ఇన్స్ పెక్టర్ లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, రాజశేఖర్, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, నవీన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నాం: వేముల వీరేశం






**64 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ**

**రామన్నపేట మే 14 పల్లె వెలుగు**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాల చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ,మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116/- ఆర్థిక సాయం అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల గడప గడపకు చేరేలా కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు బాధపడే పరిస్థితి ఉండకూడదు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే ఈ పథకం తీసుకొచ్చాం. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే డబ్బు జమ చేస్తున్నాం అని తెలిపారు.ఈ పెరిక కార్పొరేషన్ కు నిధులు కూడా మంజూరు చేసి కుల అభివృద్ధికి పాటుపడేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య, మాజీ అధ్యక్షులు దాసరి మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోశాధికారి సందెల లింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు, పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షులు డా. దొంగరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సుందరి వీరభాస్కర్, కో–చైర్మన్ చుంచు ఉషన్న, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అందె శ్రీనివాస్ రావు, పెరిక కుల సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్, వసతి గృహ కోశాధికారి బాల్దూరి రవి కుమార్, నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్, పెరికకుల వివాహ వేదిక కన్వీనర్ గోపతి కేశవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డా. బోలిశెట్టి సతీష్, గ్రేటర్ హైదరాబాద్ ఈ పెరిక కార్పొరేషన్ కు నిధులు కూడా మంజూరు చేసి కుల అభివృద్ధికి పాటుపడేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య, మాజీ అధ్యక్షులు దాసరి మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోశాధికారి సందెల లింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు, పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షులు డా. దొంగరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సుందరి వీరభాస్కర్, కో–చైర్మన్ చుంచు ఉషన్న, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అందె శ్రీనివాస్ రావు, పెరిక కుల సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్, వసతి గృహ కోశాధికారి బాల్దూరి రవి కుమార్, నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్, పెరికకుల వివాహ వేదిక కన్వీనర్ గోపతి కేశవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డా. బోలిశెట్టి సతీష్, గ్రేటర్ హైదరాబాద్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, ఎంపీడీఓ, తహసీల్దార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఒంగోలు కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి సమిష్టి కృషి



ఒంగోలు సిటీ : పల్లె వెలుగు

ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ సమిష్టి కృషి , ప్రజల సహకారంతో కార్పొరేషన్ సేవలను మరింత మెరుగుపరుస్తామని నూతన ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య స్పష్టం చేశారు. పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన ఆయన గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావులను మర్యాదపూర్వకంగా కలిసి నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ టి.వెంకటకృష్ణయ్యను అసిస్టెంట్ కమిషనర్ టి.రాంభూపాల్ రెడ్డి, ఎంఈ ఐసయ్య, మేనేజర్, హెల్త్ ఆఫీసర్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ బడి విద్యార్థులకు బంగారు ఒడి




గణపవరం : పల్లె వెలుగు

ప్రభుత్వ బడి విద్యార్థుల కు బంగారు ఒడి లాంటిదని గణపవరం ఎం ఇ ఒ ప్రకాష్ అన్నారు. గురువారం గణపవరం సరిపల్లిలో ఉపాధ్యాయులు బడి బాట నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎం ఇ ఒ ప్రకాష్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమపిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీషు మీడియం కోర్సులు ఏర్పాటు చేసినట్లుచెప్పారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు అదిక సంఖ్యలో మార్కులు వచ్చినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి కి విద్యపై శ్రద్ధ ఉండేలా ఉపాధ్యాయులు తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందించి విద్యార్థులు భవిష్యత్తు ను బంగారు బాటలో నడిచేవిదంగా కృషి చేస్తారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో హైస్కల్ హెచ్ ఎం జి. వీరవేణి, ఉపాధ్యాయులు శర్మ దేవదాసు మందాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న వారందరిని రీసర్వేలో నమోదు చేయాలి : సిపిఐ(ఎం) డిమాండ్

చీడికాడ మండలం కోణాం రి సర్వేలో భాగంగా సాగులో ఉన్న వారందరికీ నమోదు చేసి గత రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేయాలని కోరుతూ కోణం సచివాలయం వద్ద సిపిఐ(ఎం) ఆందోళన చేపట్టింది. అనంతరం గ్రామ సచివాలయం సర్వేయర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గంటా శ్రీరామ్, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోణం పంచాయతీలో 14 గ్రామాల్లో సుమారు 350 నుండి 400 వరకు గిరిజనులు, పేద రైతులు వాళ్ళ తాత తండ్రుల నుండి ఆ భూమిని సాగు చేసుకుని జీవనోపాది పొందుతున్నారని, వారందరికీ న్యాయం చేయాలని కోరారు. గత 60 సంవత్సరాల నుండి అనేకమార్లు అధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న రీసర్వే ద్వారా అయినా గత తప్పులను సరిచేయాలని కోరారు. ఏ భూములు ఎవరు సాగుదారులుగా ఉన్నారో వారందరికీ న్యాయం చేయాలని అన్నారు. న్యాయం జరిగేంత వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, దుప్పు దాసు, చలుగు భీము నాయుడు, దారకొండ, బొబ్బరి నాగరాజు, చలుగు శ్రీనివాసరావు, గాలి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు విడుదల చేయాలి -మట్టిపల్లి సైదులు

**ఈ నెల 15న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి .**

సూర్యాపేట మే 14 పల్లె వెలుగు

:గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయలు విడుదల చేయాలని బిబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరణ చేయాలని దేశవ్యాప్తంగా ఈనెల 15 న తలపెట్టిన గ్రామీణ బంద్ లో పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులు వ్యవసాయ కూలీలు రైతాంగం కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు . సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు.పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉదృతం అవుతున్న తరుణంలో



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పకో చూస్తున్నదని ఆరోపించారు. రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలు తీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఆకౌంటు నెంబరు లు లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలు తీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఆకౌంటు నెంబరు లు లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి పాల్గొన్నారు.

# నాటి త్యాగాలే -నేటి అభివృద్ధి ఫలాలు

**భూమి, కూలి, చదువు, స్వాతంత్ర్యం, ఆరోగ్యం కోసం పోరాడింది కమ్యూనిస్టులే**

**ఎంతో మంది మనసుల్లో చిరస్మరణీయుడు కలిదిండి సూర్యనారాయణరాజు**

**విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవంలో బి.వి.రాఘవులు**

భీమవరం : మే 14 పల్లె వెలుగు

ఆనాడు కమ్యూనిస్టులు చేసిన త్యాగాల ఫలితంగా నేడు మనందరం అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు తెలిపారు. భూమి, కూలి, స్వాతంత్ర్యం, చదువు, ఆరోగ్యం కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని ప్రతిఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు. ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎంతోమంది కమ్యూనిస్టులతోపాటు కలిదిండి సూర్యనారాయణరాజు చిరస్మరణీయులుగా నిలిచారని, ఆయన పేరున విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవకు ఈ కేంద్రాలు దోహదపడాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం పోలమూరు గ్రామంలో కలిదిండి సూర్యనారాయణ రాజు విజ్ఞాన కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. తొలుత పోలమూరు మెయిన్ సెంటర్‌లో చిన్నారులు, గ్రామస్తులు కలిసి రాఘవులుకు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. అక్కడ నుంచి ర్యాలీగా విజ్ఞాన కేంద్రం వద్దకు చేరుకుని భవన శిలాఫలాకాన్ని ఆవిష్కరించి, సూర్యనారాయణరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విజ్ఞాన కేంద్రంలోని పేరంటాలు మీటింగ్ హాలును, కంప్యూటర్, కుట్టు శిక్షణా కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం, జెవివి నేత చింతపల్లి శ్రీనివాసరావు స్మారక గ్రంథాలయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, దిగుబాటి సాల్మన్‌రాజు జనరిక్ మందుల దుకాణాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రారంభించారు. అనంతరం విజ్ఞాన కేంద్రం ప్రారంభ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి రాఘవులు మాట్లాడుతూ ప్రాణం ఇచ్చిన సూర్యనారాయణ రాజు లాంటి వారు గొప్పవారన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని, అందులో కమ్యూనిస్టులు కూడా ఉన్నారని తెలిపారు. కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి రాఘవులు మాట్లాడుతూ ప్రాణం ఇచ్చిన సూర్యనారాయణ రాజు లాంటి వారు గొప్పవారన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎంతోమంది ప్రాణత్యాగం బిసిలను, దళితులను, సామాన్య, మధ్యతరగతి ప్రజలను సూర్యనారాయణ రాజు ఉద్యమంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. మొట్టమొదటిగా ఎస్‌సి, బిసి హాస్టళ్లను తీసుకొచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. కూలి అడిగే ధైర్యం లేక కౌలు ఇంత ఇస్తామని చెప్పలేని పరిస్థితుల్లో కమ్యూనిస్టులు వాటి కోసం పోరాడారన్నారు. అమెరికాకు మూడొందల ఏళ్ల చరిత్ర ఉంటే రష్యాకు, చైనాకు 60, 70 ఏళ్ల చరిత్ర ఉన్నప్పటికీ అక్కడ కమ్యూనిస్టుల పాలన చేయడంతో అమెరికాను శాసించేస్థాయిలో ఉన్నాయన్నారు. సమానత్వం కోసం మోడీ, చంద్రబాబు మాట్లాడుతున్నారని, ఇది ఎంతవరకూ అమలువుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చదువులు రెండు రకాలు ఉన్నాయని అవి కొనే చదువు, ఉచిత చదువు అని, లక్షలు వెచ్చిస్తే తప్ప చదువు దొరికే పరిస్థితి లేదన్నారు. వైద్యం కూడా అదే పరిస్థితిలో



ఉందని వివరించారు. ఆస్తులమ్మి వైద్యం చేయించుకుంటే ఇంటికొచ్చిన తర్వాత చేసిన అప్పులు చెల్లించలేక చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్నవారు తమ చావును తామే తీసుకునే విధంగా చట్టం చేయాలని అడగుతున్నారని, ఇది ఆందోళనకరమైన విషయమని అన్నారు. ఇరాన్‌తో యుద్ధం జరుగుతుంటే మోడీ బంగారం కొనొద్దని చెబుతున్నారని, చివరకు వ్యవసాయం లోనూ ఎరువులు వాడొద్దని, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని చెబుతున్నారని, యుద్ధం నేపథ్యంలో ఎరువులు అందించలేక ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. కమ్యూనిస్టులు ప్రజలకు అనేక సేవలందిస్తున్నారని, విజ్ఞానాన్ని అందించేందుకు గ్రంథాలయాలు, మంచి ఆరోగ్యానిచ్చేందుకు హాస్పటల్స్, జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్నామని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, సీనియర్ నేత జుత్తిగ నరసింహమూర్తి, బిఎస్‌పి నేత చింతపల్లి గురుప్రసాద్, చింతపల్లి సత్యనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ గాదం గోపాలస్వామి తదితరులు మాట్లాడారు.

# ఇరాన్ పై అమెరికా యుద్ధం ఖర్చు 29 బిలియన్ డాలర్లు

**వాషింగ్టన్ : పల్లె వెలుగు**

ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధోన్మాద దాడులకు పాల్పడిన అమెరికా అందుకు భారీ మూల్యమే చెల్లించుకుంటోంది. పశ్చిమాసియాలో తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లోకి నెట్టేసిన అమెరికా ఇప్పుడు తన తీసిన గోతిలో తానే పడ్డ చదంగా భారీస్థాయిలో ఆర్థిక నష్టాలను చవిచూస్తోంది. ఇరాన్ తో యుద్ధం కోసం ఇప్పటి వరకు 29 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు పెంటగాన్ బడ్జెట్ అధికారి, అమెరికా చట్టసభ సభ్యులకు మంగళవారం తెలిపారు. గతంలో అమెరికా కాంగ్రెస్ కు పెంటగాన్ సమర్పించిన 25 బిలియన్ డాలర్ల అంచనా బడ్జెట్ ను కూడా ఇది దాటేయడం గమనార్హం. అయితే ఈ అంచనాలు అమెరికా యుద్ధ విభాగానికి సంబంధించిన తక్కువ స్థాయి ఖర్చులను మాత్రమే చూపుతోందని, మొత్తం వ్యయం ఏకంగా 1 ట్రిలియన్ డాలర్లు నుంచి రెండు ట్రిలియన్ (రూ.లక్ష కోట్ల నుంచి రెండు లక్షల కోట్ల ) వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతు న్నారు. దీంతో దేశవ్యాప్తంగా ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులను సైతం యుద్ధ ఖర్చులకే మళ్లిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. సంక్షేమ పథకాలకు కోతల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధ బడ్జెట్ నిపుణురాలు లిండా బిల్మ్స్ మాట్లాడుతూ, "ఇరాన్‌తో చేస్తున్న యుద్ధం వల్ల అయిన ఖర్చు రూ. లక్ష కోట్లకు పైనే చేరుకునే అవకాశం ఉందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను" అని అన్నారు. స్వల్పకాలిక, ముందస్తు ఖర్చుల కోసమే రోజుకు సుమారు 2 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతోందని, ఇది కేవలం పైకి కనిపించే ఖర్చు మాత్రమేనని, అసలు ఖర్చులు ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు. కాగా, ఇరాన్పై అమెరికా చేపట్టిన సైనిక చర్యకు ఇప్పటి వరకు దాదాపు 29 బిలియన్ డాలర్లు ఖర్చు అయ్యిందని పెంటగాన్ కంప్ట్రోలర్ జే హర్స్ట్ మంగళవారం హౌస్ అప్రోప్రియేషన్స్ కమిటీ విచారణ సందర్భంగా తెలియజేశారు. సిఎన్ఎస్ కథనం ప్రకారం, 'అమెరికా యుద్ధ పరికరాల మరమ్మత్తులు, కొత్త ఆయుధాల భర్తీ, యుద్ధరంగంలో ఉన్న సిబ్బందికి అయ్యే సాధారణ కార్యాచరణ ఖర్చుల కారణంగానే ఈ బడ్జెట్ పెరిగింది. అయితే ప్రస్తుతం దీనికి సంబంధించిన సరైన అంచనాలు మాత్రం తమ దగ్గర లేవని పేర్కొంది. అయితే అన్ని ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే అసలు సంఖ్య ఇంకా పెద్దగానే ఉండే అవకాశం ఉందని తెలిపింది. బహుశా ఈ యుద్ధ ఖర్చు 40 నుంచి 50 బిలియన్ డాలర్ల మధ్య ఉండవచ్చని ఓ అంచనా వేసింది'. పెంటగాన్ ఊహించని ఖర్చులు. కొన్ని పరిశోధనల ప్రకారం, ఖరీదైన క్షిపణి వ్యవస్థలు వేగంగా క్షీణించడం, సైనిక నిర్వహణ ఖర్చుల వల్ల, యుద్ధం ప్రారంభమైన మొదట్లోనే అమెరికాకు కనీసం 16 బిలియన్ డాలర్లు అయ్యింది. ఇది పెంటగాన్ ఊహించని దానికంటే చాలా ఎక్కువ. 'మేము అసాధారణ వేగంతో యుద్ధ సామగ్రిని ఖర్చు చేస్తున్నాం. గత నాలుగేళ్లలో ఉక్రెయిన్కు సరఫరా చేసిన దానికంటే, ఇరాన్తో యుద్ధం మొదలుపెట్టిన నాలుగు రోజుల్లోనే యూఎస్ పెద్ద సంఖ్యలో పేట్రియాట్ క్షిపణులను ప్రయోగించాం' అని లిండా బిల్మ్స్ పేర్కొన్నారు. క్షిపణులు, ఇంటర్సెప్టర్ వ్యవస్థలు, ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూపుల విస్తరణ, యుద్ధభూమి ఉన్న



సైనికుల వేతనాలు, దెబ్బతిన్న సైనిక ఆస్తుల నిర్వహణ, భర్తీ వంటివి ఉన్నాయి. వీటికి రోజుకు సుమారు 2 బిలియన్ డాలర్లు ఖర్చు అయ్యింది. అయితే పెంటగాన్ అంచనా వేసిన దానికంటే, అవుతున్న ఖర్చులు భారీగా ఉన్నాయి. ఉదాహరణకు, ఇన్వెంటరీలో టోమహాక్ క్షిపణుల విలువ ఒక్కొక్కదానికి 2 మిలియన్ డాలర్లుగా ఉంది. కానీ ఈ రోజు వాటిని భర్తీ చేయడానికి 3 నుంచి 3.5 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతోంది. ఇన్వెంటరీలో పేట్రియాట్ క్షిపణుల విలువ 1 నుంచి 2 మిలియన్ డాలర్లు ఉంది. కానీ కొత్త వెర్షన్ ధర ఒక్కొక్కటి 4 నుంచి 5 మిలియన్ డాలర్లు వరకు ఉంటుంది. ఇంధనం, ఇతర సరఫరాల విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది' అని బిల్మ్స్ అన్నారు. మరోవైపు, పశ్చిమాసియాలో దెబ్బతిన్న యూఎస్ సైనిక స్థావరాల మరమ్మతులకు, క్షిపణి, ఇంటర్సెప్టర్ ఉత్పత్తిని పెంచడానికి లాక్హీడ్ మార్టిన్, బోయింగ్ వంటి కంపెనీలతో పెద్ద ఎత్తున రక్షణ ఒప్పందాలు చేసుకున్నాం. ఇది కూడా మధ్యకాలిక ఖర్చులో భాగంగా ఉందని బిల్మ్స్ తెలిపారు. "ఇరాన్‌తో యుద్ధం కోసం మేము కచ్చితంగా ఒక ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తామని నేను నమ్ముతున్నాను. బహుశా మేము ఇప్పటికే ఈ మొత్తాన్ని చేరి ఉండవచ్చని భావిస్తున్నాను. పెరిగిన రక్షణ వ్యయం సుమారు 31 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా జాతీయ అప్పును గణనీయంగా పెంచే అవకాశం ఉంది" అని బిల్మ్స్ హెచ్చరించారు. ఆకాశాన్ని తాకుతున్న వినియోగ వస్తువుల ధరలు. ఇరాన్ యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరగడంతో అమెరికాలో వినియోగ వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఏప్రిల్‌తో పోలిస్తే కార్మిక శాఖ వినియోగ ధరల సూచిక 3.8 శాతం పెరిగింది. మార్చిలో కంటే ఏప్రిల్‌లో ధరలు 0.6 శాతం పెరిగాయి. గ్యాసోలిన్ ధరలు 5.4 శాతం పెరిగాయి. సంవత్సరం క్రితం ధరలతో పోలిస్తే గ్యాసోలిన్ ధరలు 28 శాతానికి పైగా పెరిగాయని కార్మిక శాఖ మంగళవారం విడుదల చేసిన డేటా చెబుతోంది. వినియోగ వస్తువుల ధరలు మార్చి నుంచి పెరుగుతూనే ఉన్నాయని ఆ డేటాను బట్టి తెలుస్తోంది. కిరాణా సరుకుల ధరలు మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో 0.7 శాతం పెరిగాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థను ద్రవ్యోల్బణం పట్టి పీడిస్తోందని నేవీ ఫెడరల్ క్రెడిట్ యూనియన్‌లో ప్రధాన ఆర్థికవేత్తగా పనిచేస్తున్న హీథర్ లాంగ్ చెప్పారు. గత మూడు సంవత్సరాలలో మొదటిసారిగా ద్రవ్యోల్బణం జీతాల పెరుగుదల సంతోషాన్ని ఆవిరి చేసింది. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఇది అశనిపాతంగానే పరిణమించింది. ఆయా కుటుంబాలకు ఆచితూచి ఖర్చు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. వర్ల్‌పూల్ వంటి ప్రముఖ కంపెనీల ఆదాయం పడిపోయింది. యుద్ధం ఖర్చుపై డెమొక్రాట్ల ఆగ్రహం. పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా మధ్య పది వారాల పాటు కొనసాగిన యుద్ధం కారణంగా అంతర్జాతీయ ఇంధన ధరలు గరిష్ట స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒక్క మంగళవారం నాడే ఇంధన ధరలు మూడు శాతం మేర పెరిగాయి. మరోవైపు టెహ్రాన్‌పై యుద్ధానికి అయిన ఖర్చుపై అమెరికా కాంగ్రెస్‌లో వాడి వేడి చర్చ జరిగింది. 2027వ సంవత్సరానికి దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన ఒకటిన్నర ట్రిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్‌ను రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ సమర్థించారు. ప్రతినిధిసభలో డెమొక్రాట్, రిపబ్లికన్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోనే ఉన్నదని హెగ్‌సేథ్ తెలిపారు. గత నెల 29న జరిగిన హౌస్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీ విచారణ సందర్భంగా ఇరాన్‌పై యుద్ధానికి అమెరికా పాతిక బిలియన్ డాలర్లు ఖర్చు చేసిందని పెంటగాన్ తెలియజేసింది. అయితే పెంటగాన్‌కు చెందిన సీనియర్ బడ్జెట్ అధికారి జులెస్ హస్ట్ ప్రతినిధి సభకు ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం యుద్ధ వ్యయం 29 బిలియన్ డాలర్లకు చేరింది. వినియోగ వస్తువుల ధరలు మార్చి నుంచి పెరుగుతూనే ఉన్నాయని ఆ డేటాను బట్టి తెలుస్తోంది. కిరాణా సరుకుల ధరలు మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో 0.7 శాతం పెరిగాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థను ద్రవ్యోల్బణం పట్టి పీడిస్తోందని నేవీ ఫెడరల్ క్రెడిట్ యూనియన్‌లో ప్రధాన ఆర్థికవేత్తగా పనిచేస్తున్న హీథర్ లాంగ్ చెప్పారు. గత మూడు సంవత్సరాలలో మొదటిసారిగా ద్రవ్యోల్బణం జీతాల పెరుగుదల సంతోషాన్ని ఆవిరి చేసింది. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఇది అశనిపాతంగానే పరిణమించింది. ఆయా కుటుంబాలకు ఆచితూచి ఖర్చు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. వర్ల్‌పూల్ వంటి ప్రముఖ కంపెనీల ఆదాయం పడిపోయింది. యుద్ధం ఖర్చుపై డెమొక్రాట్ల ఆగ్రహం. పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా మధ్య పది వారాల పాటు కొనసాగిన యుద్ధం కారణంగా అంతర్జాతీయ ఇంధన ధరలు గరిష్ట స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒక్క మంగళవారం నాడే ఇంధన ధరలు మూడు శాతం మేర పెరిగాయి. మరోవైపు టెహ్రాన్‌పై యుద్ధానికి అయిన ఖర్చుపై అమెరికా కాంగ్రెస్‌లో వాడి వేడి చర్చ జరిగింది. 2027వ సంవత్సరానికి దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన ఒకటిన్నర ట్రిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్‌ను రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ సమర్థించారు. ప్రతినిధిసభలో డెమొక్రాట్, రిపబ్లికన్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోనే ఉన్నదని హెగ్‌సేథ్ తెలిపారు. గత నెల 29న జరిగిన హౌస్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీ విచారణ సందర్భంగా ఇరాన్‌పై యుద్ధానికి అమెరికా పాతిక బిలియన్ డాలర్లు ఖర్చు చేసిందని పెంటగాన్ తెలియజేసింది. కాగా ట్రంప్ ప్రభుత్వం చెబుతున్న దాని కంటే ఎక్కువ ఖర్చే అయి ఉంటుందని డెమొక్రాట్లు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇరాన్ యుద్ధంపై స్వల్పకాలంలో రోజుకు రెండు బిలియన్ డాలర్లు ఖర్చు అయిందని హార్వర్డ్ కెన్నడీ స్కూల్ ప్రొఫెసర్ లిండా బిల్మ్స్ తెలిపారు. కాగా ఇరాన్‌పై జరిపిన యుద్ధానికి 630 బిలియన్ డాలర్ల నుంచి ట్రిలియన్ డాలర్ల వరకూ ఖర్చు అయి ఉంటుందని కొందరు డెమొక్రాట్లు తెలిపారు.

# ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**అమరావతి బ్యూరో**

ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో ఆయన వారి సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలపై చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో ప్రత్యేక ఒపి సదుపాయం కల్పించడంతో పాటు బహిరంగ ప్రదేశాలు, ఆస్పత్రుల్లో ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సెర్ప్, మెప్మా సంస్థల సహకారంతో ట్రాన్స్ జెండర్స్‌కు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తిరుపతిలో గరీమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన ట్రాన్స్ జెండర్స్‌కు ఆశ్రయం కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 676 మంది ట్రాన్స్ జెండర్స్‌కు ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. ట్రాన్స్ జెండర్స్ రక్షణ కోసం సిఐడి కేంద్ర కార్యాలయంలో 'స్వాభిమాన్' పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, 1091 హెల్ప్‌లైన్ నెంబరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని చెప్పారు. మనమిత్ర వాట్సాప్ యాప్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా ప్రభుత్వ సేవలను ట్రాన్స్ జెండర్స్ వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

# దేశ భవిష్యత్ నిర్మాణంలో ఇంధన భద్రత కీలకం

**ఐఐపిఇ స్నాతకోత్సవంలో నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్**




**సబ్బవరం (అనకాపల్లి) : పల్లె వెలుగు**

దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన కీలకమని నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్ అన్నారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలిలోని భారత పెట్రోలియం, శక్తి సంస్థ (ఐఐపిఇ) ఆరో స్నాతకోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మనదేశం గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, ఎనర్జీ స్టోరేజీ సాంకేతికత, ఆధునిక తయారీ రంగాల వైపు వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఆయా రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులు అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు నిజాయితీ, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ఆవిష్కరణాత్మక దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించిన ఐఐపిఇ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు ఆచార్య బానిక్ మాట్లాడుతూ దేశ ఇంధన భద్రత బలోపేతానికి పరిశోధనలు, స్వదేశీ సాంకేతిక అభివృద్ధి అత్యంత అవసరమన్నారు. ఇంధన రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, హైడ్రోజన్ సాంకేతికత, సహజ హైడ్రోజన్ వనరుల అన్వేషణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఐఐపిఇ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఐఐపిఇ డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ మాట్లాడుతూ తొలిసారిగా ఐఐపిఇ శాశ్వత ప్రాంగణంలో స్నాతకోత్సవం నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. స్నాతకోత్సవంలో భాగంగా డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్ పరిశోధకులకు, ఎమ్మెస్సీ (జియాలజీ), బిటెక్ (కెమికల్, పెట్రోలియం) ఇంజనీరింగ్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. యూనివర్సిటీ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ హిమాంగ్షు కాకతి, రిజిస్ట్రార్ శ్రీ రామ్ ఫల్ ద్వివేది, అసిస్టెంట్ రిజిస్ట్రార్ (అడ్మిన్) కె.రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్థికాభివృద్ధి సాధిస్తే దళితులపై అణచివేత తగ్గుతుంది

**పెండింగ్ అట్రాసిటీ కేసులపై ఎస్సి కమిషన్ చైర్మన్ జవహర్ ఆగ్రహం**

**జిల్లా కలెక్టర్, ఎస్పిలతో సమీక్ష**

**కర్నూలు కలెక్టరేట్ : పల్లె వెలుగు**

ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే దళితులపై అణచివేత తగ్గుతుందని ఎస్సి కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ అన్నారు. కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో గురువారం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు బాధితులు, ప్రజాసంఘాల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలో ఎస్సి, ఎస్టికి సంబంధించిన 113 ఫిర్యాదుల్లో కేవలం 11 కేసులకే యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందిందని, 102 కేసులు పెండింగ్‌లో ఉండడం తీవ్ర ఆందోళనకరమన్నారు. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. విధుల్లో వైఫల్యం చెందిన అధికారులపై కమిషన్ తరఫున చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. దళితులపై అణచివేతలు తగ్గాలంటే వారికి ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఎస్సి కుటుంబాలను గ్రూపులుగా ఏర్పాటుచేసి లబ్ధి చేకూర్చాలని సూచించారు. వ్యవసాయ డ్రోన్ల పంపిణీలో ఎస్సిలకు ప్రత్యేక వాటా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తే గుర్తింపు రద్దు వరకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖకు సూచించారు. అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్లలో పెండింగ్‌లో ఉన్న 240 ఎస్సి కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని విద్యుత్ శాఖకు ఆదేశించారు. ఆశా వర్కర్ ఖాళీలను వితంతువులు, అట్రాసిటీ బాధిత కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ భర్తీ చేయాలని, సివిల్ రైట్స్ డేలు, ఎస్సి, ఎస్టి గ్రీవెన్స్ డేలు నిర్వహించాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ సిరి మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై 15 రోజుల్లోగా ఎటిఆర్ సమర్పిస్తామని తెలిపారు. భూ సమస్యలు, అసైన్డ్ భూములు, హౌస్‌సైట్ పట్టాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. బాధితుల పెన్షన్ల కోసం రూ.40-50 లక్షల నిధులు అవసరమని తెలిపారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్




మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులన్నింటినీ చట్టప్రకారం 60 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్లు దాఖలు చేస్తున్నామన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కమిషన్ సెక్రటరీ చిన్న రాముడు, కర్నూలు ఇన్‌చార్జి ఆర్‌డిఒ అనురాధ, ఎస్సి కమిషన్ సభ్యులు సీతారాం రావడ, బిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రామాంజినమ్మ, డివిఎంసి సభ్యులు, అడిషనల్ ఎస్పి హుస్సేన్ పీరా డిఆర్‌ఒ వెంకట్ నారాయణమ్మ ఇతర జిల్లా అధికారులు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టిడిపి పురోగాభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకం

**మంత్రి పార్థసారధి**

**భీమడోలు పల్లె వెలుగు**



టిడిపి పురోగాభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకమని రాష్ట్ర మంత్రి కె.పార్థసారధి అన్నారు. భీమడోలులోని టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన టిడిపి ఉంగుటూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్దఎత్తున సమన్వయ కమిటీ సభ్యులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, నామినేట్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆప్కాబ్ ఛైర్మన్, పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గానికి తనను పరిచయం చేసి, తన విజయానికి గన్ని విశేష స్థాయిలో సహాయ సహకారాలను అందించారన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విషయమై వైసిపి టిడిపికి మధ్య గల తేడాలను వివరించారు. తన నియోజకవర్గ పరిధిలో గత పాలకుల ఐదేళ్ల కాలం నాటి పాలనతో పోల్చుకుంటే ప్రస్తుత టిడిపి హయాంలో తక్కువ సమయంలోనే అంతకు మించిన ప్రగతిని సాధించామన్నారు. అమరావతిపై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని టిడిపి కార్యకర్తలు అభివృద్ధి గణాంకల ద్వారా ఖండించాలని కోరారు. రానున్న నెలలో నూతన గృహ నిర్మాణ పాలసీ అమలు చేస్తామని తెలిపారు. భీమడోలు మండలం పరిధిలోని ఏలూరు కాలువ ద్వారా సాగు, తాగునీరు సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.టిడిపి నాయకుల ఫిర్యాదులుభీమడోలులో జరిగిన టిడిపి ఉంగుటూరు నియోజకవర్గం పాల్గొనేందుకు వచ్చిన మంత్రి పార్థసారధి దృష్టికి సభ్యులు పలు ఫిర్యాదులు చేశారు. దీనిలో భాగంగా ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు, పెండింగ్ హౌసింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. 2014-19 సంవత్సరంలో రూ.8.50 కోట్ల హౌసింగ్ పెండింగ్ బిల్లులను చెల్లించాల్సి ఉందన్నారు. టిడిపి కార్యకర్తలకు అధికారులు, కూటమి నాయకులు తగు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ నియమాలు పాటించడం లేదని తెలిపారు. ఏలూరు పట్టణానికి తాగునీటిని ఏలూరు కాలువ ద్వారా సరఫరా చేసే సాకుతో మండలానికి సరైన పరిణామంలో కాలువ నీరు విడుదల కాక తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో కొల్లేరు సరస్సులో నీటి లభ్యత లేనందున ఏలూరు కాలువ చేపల చెరువులకు నీరు సరఫరా చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం హయాంలో పొత్తు కారణంగా జనసేన పార్టీ నుంచి చిన్ని చిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. దేవస్థాన పాలకమండలి, ఇతర నామినేట్ పదవులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మార్కెట్ కమిటీ ఛైర్మన్ శేషగిరి, టిడిపి తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కరణం పెద్దిరాజు, మరొక కార్పొరేషన్ డైరెక్టర్ డి.పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట ఆర్టీసీ కార్మికులతో చర్చలు విఫలం

**చిలకలూరిపేట (గుంటూరు) :**




చౌడవరం వద్ద ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై జరిగిన దాడికి నిరసనగా ఒ. చిలకలూరిపేట ఆర్టిసి డిపో కార్మికులు చేపట్టిన సమ్మె వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై కొందరు యువకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఒ. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు బస్సులను నిలిపివేశాయి. అధికారులతో జరిపిన చర్చలు ఫలించకపోవడంతో డిపోకు చెందిన బస్సులు రోడ్డెక్కలేదు. దీనివల్ల స్థానిక ప్రయాణికులు మండుటెండలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. చిలకలూరిపేట డిపో బస్సులు ఆగినా, ఇతర డిపోలకు చెందిన బస్సులు బయట డిపో బస్సులు యథావిధిగా నడుస్తున్నాయి. అయితే స్థానిక సర్వీసులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు నరకయాతన తప్పడం లేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుని సమ్మె విరమింపజేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ వాహనాలు లేదా ఇతర డిపోల బస్సులను ఆశ్రయించాల్సి వస్తోంది.

# నాట్కో కేన్సర్ యూనిట్‌లో (పెట్ స్కానింగ్ ప్రారంభం

**గుంటూరు జిల్లా ప్రతినిధి : పల్లె వెలుగు**



గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రూ.18 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన పెట్ స్కాన్ యంత్రాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ పూర్తి స్థాయిలో కేన్సర్ నిర్ధారణకు ఈ యంత్రం ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో తొలి సారిగా గుంటూరులో పెట్ స్కాన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. కేన్సర్ నిర్ధారణకు పెట్ స్కాన్ ను బయట ప్రైవేట్ ఆస్పత్రులలో చేయించుకోవాలంటే ఒక్కో వ్యక్తికి సుమారు రూ. 25,000 ఖర్చు అవుతుందన్నారు. ఈ నాట్కో సెంటర్లో పెట్ స్కాన్ సౌకర్యం పూర్తిగా ఉచితమని తెలిపారు. రెగ్యులర్ స్కాన్ లో దొరకని కేన్సర్ వ్యాధి గుర్తింపును ఈ పెట్ స్కాన్ ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వైద్యులు ప్రతిపాదించినప్పుడు మాత్రమే స్కాన్ చేయించుకోవాలని అనవసరంగా చేయించుకోవద్దని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దేశంలోనే ఎల్ వన్ కేన్సర్ సెంటర్ గా రూపాంతరం చెందిన నాట్కో కేన్సర్ సెంటర్లో ఈ సౌకర్యం వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బ్రెస్ట్ కేన్సర్, సర్వైకల్ కేన్సర్ వంటి వ్యాధులకుగానూ 1.20 లక్షల మందికి ఉచిత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎమ్మెల్యేలు నశీర్ అహ్మద్, బి రామాంజనేయులు, సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, టిడిపి నాయకులు దేగల ప్రభాకర్, వందనా దేవి, తాళ్ల వెంకటేశ్వర్ యాదవ్, పారిశ్రామిక వేత్త తులసి రామచంద్ర ప్రభు పాల్గొన్నారు.

# ఉపదేశాలు కాదు, ప్రజలకు ఉపశమనం కల్పించాలి

**చమురు,గ్యాస్ సమస్యలకు మోడీ, చంద్రబాబే కారణం**

**పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించాలి**

**విలేకరుల సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**

**విశాఖ : పల్లె వెలుగు**




ప్రధాని మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రజలకు ఉపశమనం కలిగే ఆలోచనలు చేయకుండా ఉపదేశాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు వ్యాఖ్యానించారు. పొదుపు చర్యల వల్ల సంక్షోభం తగ్గిపోతున్నట్లు ఉపదేశాలు చేయడం వలన ప్రయోజనం ఉండదని అన్నారు. గురువారం అల్లూరి విజ్ఞానకేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.జగన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ మాటలతో గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుతాయని పరోక్షంగా మోడీ చెప్పారని అన్నారు. స్వాముల్లా ఉపదేశాలు ఇస్తే సమస్యలు పరిష్కారం కావని, రాజకీయ నాయకులు సమస్యల్ని పరిష్కరించేలా ఆలోచించాలన్నారు. భారాలు మోయాలి, లేకపోతే మీరే భారాలు భరించాలని మోడీ మాటల్లో వ్యక్తం అయిందని అన్నారు. తమ తప్పిదాల వల్ల సృష్టించిన సమస్యలకు ప్రజలను బాధితులను చేయడం సరికాదన్నారు. బంగారం కొనొద్దని చెప్పే ముందు ఆ బంగారు పనులపై ఆధారపడి బతుకున్న కార్మిక కుటుంబాల గురించి ఆలోచించడం లేదన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయాలని చెబుతున్న మోడీ దానివల్ల వచ్చే పర్యవసానాలు, ఆహార భద్రత వంటి పెరగబోయే సమస్యలను గుర్తించడం లేదన్నారు.భవిష్యత్ లో ఎరువులు సరఫరా చేయలేమని, చమురు, గ్యాస్ ధరలు పెరుగుతాయని హెచ్చరించేలా మోడీ మాటలు ఉన్నాయన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడి బాధ్యత వహించాలన్నారు.ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, చమురు సరఫరాను అమెరికా దిగ్బంధించడంతో భారత్ తీవ్రంగా నష్టపోతుందని, అయినా మోడీ మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ట్రంప్ కు మోడీ దాసోహమవడం మానేసి భారత్ గౌరవం పెరిగేలా వ్యవహరించాలన్నారు.విశ్వగురువులా కాకుండా మోడీ విశ్వ బానిసలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. దిగ్బంధనం ఎత్తివేయాలని అమెరికాను మోడీ హెచ్చరించి ఈ సమస్యకు పరిష్కారం చూడాలన్నారు. కాలు మొక్కే పని విడనాడి ప్రజల ప్రయోజనాలు కాపాడాలన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడి బాధ్యత వహించాలన్నారు.ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, చమురు సరఫరాను అమెరికా దిగ్బంధించడంతో భారత్ తీవ్రంగా నష్టపోతుందని, అయినా మోడీ మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ట్రంప్ కు మోడీ దాసోహమవడం మానేసి భారత్ గౌరవం పెరిగేలా నీట్ పరీక్ష పత్రాలు లీక్ అవ్వడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, నీట్ ను నిర్వహించే సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడంతో లాభాలకోసం దుర్మార్గమైన తప్పుడు పద్ధతులకు ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్పడుతున్నాయన్నారు. షాడో విద్యావ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో పంచ గ్రామాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా మరమ్మతులు, నిర్మాణాలు చేసుకోకుండా వేధించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే జోక్యం చేసుకుని పంచ గ్రామాల సమస్యను పరిష్కరించాలన్నారు. అంతవరకు ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు అవసరమైన పది వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆధునీకరణతో పాటు గనులు కేటాయించి, ఖాళీలు భర్తీ చేస్తే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అత్యంత అభివృద్ధి కరంగా నడుస్తుందన్నారు. ఇందుకు మోడీ పై పవన్ చంద్రబాబులు ఒత్తిడి తేవాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్టీల్ ప్లాంట్ సిఎండి ప్రభాకరరావు స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, పురోగమనానికి కృషి చేస్తే అందుకు తాము సహకరిస్తామన్నారు. విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని స్థానిక ప్రజల భూములను ప్రభుత్వం కొల్లగొడుతు తుందన్నారు. రైతులు,డి పట్టా దారులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించకుండా భూములు సేకరించడం సరికాదన్నారు. రైతులకు అన్యాయం చేసి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే చర్యలు మంచివి కావని, ఇటువంటి తప్పుడు చర్యలను తాము అంగీకరించమని, రైతుల తరపున పోరాడుతామన్నారు.

# ప్రజా రవాణాను బలోపేతం చేయండి

## -సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అమరావతి : పల్లె వెలుగు**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధనం పొదుపు చేయాలని చెబుతున్న నేపథ్యంలో, ప్రజల దైనందిన అవసరాలు తీరే విధంగా ప్రజా రవాణాను బలోపేతం చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలో 'స్త్రీశక్తి' పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగినప్పటికీ, అందుకు తగినన్ని బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాల్లో సిటీ బస్సుల కొరత మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యా, వైద్య అవసరాల కోసం, ఉపాధికోసం నిత్యం సమీప పట్టణాలకు వెళ్ళే వారు ప్రయివేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం అవసరం. అందుకోసం ఆర్టీసి బస్సులను పెంచడంతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు కూడా ప్రత్యేక వాహనాలను నిర్వహించడం సరైన ప్రత్యామ్నాయం అవుతుంది. తద్వారా ఇంధనం పొదుపు అవుతుంది. ప్రజలపై భారం తగ్గి సౌకర్యం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్యాసింజర్ రైళ్ళ సంఖ్యను తగ్గించి వేసింది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో కూడా జనరల్ బోగీలు తగ్గించి వేశారు. ఆర్టీసి బస్సులను పెంచడంతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు కూడా ప్రత్యేక వాహనాలను నిర్వహించడం సరైన ప్రత్యామ్నాయం అవుతుంది. తద్వారా ఇంధనం పొదుపు అవుతుంది. ప్రజలపై భారం తగ్గి సౌకర్యం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్యాసింజర్ రైళ్ళ సంఖ్యను తగ్గించి వేసింది. ప్యాసింజర్ రైళ్ళు పెంచడం, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో జనరల్ బోగీలు పెంచడం ద్వారా ప్రజా రవాణాను బలోపేతం చేయవచ్చు. పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో పంచ గ్రామాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా మరమ్మతులు, నిర్మాణాలు చేసుకోకుండా వేధించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే జోక్యం చేసుకుని పంచ గ్రామాల సమస్యను పరిష్కరించాలన్నారు. అంతవరకు ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు అవసరమైన పది వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో పంచ గ్రామాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా మరమ్మతులు, నిర్మాణాలు చేసుకోకుండా వేధించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే జోక్యం చేసుకుని పంచ గ్రామాల సమస్యను పరిష్కరించాలన్నారు. అంతవరకు ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు అవసరమైన పది వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) కోరుతున్నది." అని ప్రకటనలో పేర్కొన్నారు. పరిస్థితులు సజావుగా ఉన్నప్పుడు 'వర్క్ ఫ్రమ్ హోమ్' వంటి విధానాలు అమలు చేస్తే ప్రభుత్వ సేవల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని, అధికారుల జవాబుదారీతనం కోసం ప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com